జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 13 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 05 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:27 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే

- ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది
- ఎంపి సుధామూర్తి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతున్న

మిగతా1 2లో..

## డీలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ

మిగతా 2లో..



# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం
- అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు
- స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని,

మిగతా 2లో..



## ఈనెల 16న స్టేషన్ ఘనపూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాక

- సీఎం సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం
- సభకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని సూచన
- అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్త్



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 12 ( ప్రజాజ్యోతి) :- ఈ నెల 16న స్టేషన్ ఘన్పూర్ లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై పాలకుర్తి రోడ్ శివునిపల్లి లోను సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభా ఏర్పాట్ల పై అదకారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రధాన సభా వేదిక ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్

మిగతా 12లో..

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరుకావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు,

మిగతా 12లో..

## మార్చి 27వరకు అసెంబ్లీ సమావేశాలు

- 17,18 తేదీల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్.. 21, 22తేదీల్లో చర్చ
- బీఏసీ సమావేశంలో నిర్ణయం
- 20రోజులపాటు అసెంబ్లీ జరపాలి
- బిఏసి సమావేశంలో డిమాండ్ చేశాం
- మాజీ మంత్రి హరీష్‌రావు వెల్లడి

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు.

## పాక్‌లో రైలు హైజాక్ కేసు

30మంది మిలిటెంట్లను హతమార్చిన బలగాలు



లాహోర్,మార్చి12(ప్రజాజ్యోతి): పాకిస్థాన్‌లో రైలు హైజాక్ ఘటనలో బలోచ్ వేర్పాటువాదుల చెర నుంచి దాదాపు 190 మంది ప్రయాణికులను భద్రతాబలగాలు రక్షించాయి. అలాగే 30 మంది మిలిటెంట్లను మట్టుపెట్టాయని స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే మిలిటెంట్లు ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ (ఏజౌజీస ఇలూస।బబ) వెళ్తున్న సమయంలో ఈ హైజాక్ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రైల్లోని తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణికులున్నారు. అలాగే రైల్లో ఉన్న బలోచ్ మిలిటెంట్లు చిన్న బృందాలుగా విడిపోయి ఉండటంతో.. ఆపరేషన్ కష్టతరంగా మారినట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచ్ తిరుగుబాటుదారులు అఎ÷-గానిస్థాన్‌లోని తమ కీలక నేతతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడించారు. హైజాక్‌లో మొత్తం 70 నుంచి 80 మంది వేర్పాటువాదులు పాల్గొన్నారంటూ మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో బలోచిస్థాన్‌కు రాకపోకలు సాగించే అన్ని రైళ్లను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. సైన్యం కిడ్నాప్ చేసిన రాజకీయ ఖైదీలు, ఉద్యమకారులు, అదృశ్యమైన వ్యక్తులను 48 గంటల్లోగా విడిచిపెట్టాలని బలోచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే తమ బందీలుగా ఉన్న వారిని చంపేస్తామని బెదిరిస్తోంది. అంతేకాదు.. రైలును కూడా ధ్వంసం చేస్తామని చెబుతోంది.

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

## ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు

- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం

మిగతా 2లో..



## గవర్నర్ ప్రసంగంలో పస లేదు

బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు

## ఆయిల్ ఫీల్డ్స్ రెగ్యులేషన్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆయిల్ ఫీల్డ్స్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) సవరణ బిల్లు 2024 ఆమోదం పొందింది. ఈ బిల్లును పెట్రోలియం, సహజవాయువు శాఖా మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి ప్రవేశపెట్టారు. ఈ బిల్లు మూజువాణి ఓటింగ్ ద్వారా ఆమోదం లభించింది. ఇదిలా ఉండగా రైల్వేశాఖ పనితీరుపై బుధవారం రాజ్యసభలో చర్చ జరిగింది. హోలీ కారణంగా రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది. చర్చల్లో వచ్చిన ప్రశ్నలపై రైల్వేశాఖా మంత్రి సోమవారం బదులివ్వనున్నారు.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించారు
- పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. ’గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఎ÷-లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి

మిగతా 12లో..

## 100 పడకల దవాఖానాను తనిఖీ చేసిన కలెక్టర్



**బెల్లంపల్లి, మార్చి 12(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణ నిధులపై హర్షం



**బెల్లంపల్లి, మార్చి 12(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లు మంజూరైనందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం రాత్రి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతిఖని ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వవద్దు



**బెల్లంపల్లి, మార్చి 12(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి శాంతిఖని లాంగ్ వాల్ పునరుద్ధరణకు పర్యావరణ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ నిజామాబాద్ లోని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ లక్ష్మణ్ ప్రసాదు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. సత్యనారాయణ, అశోక్ గౌడ్, రవి మాట్లాడుతూ.. ప్రాజెక్టు విస్తరణ ద్వారా గ్రామాల్లో కాలుష్యం పెరిగి భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ప్రభావిత గ్రామాల రైతులు సింగతి సత్యనారాయణ , రామగౌని అశోక్ గౌడ్, సింగతి రవి, బాకం సుమన్, గోమాస వినోద్ కుమార్, సదువుల వెంకటరమణ, బుక్య రాజు, బోయినపల్లి మధుకర్ , తదితరులు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవ





**జైనూర్ మార్చ్ 12 (ప్రజా జ్యోతి) :** పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో పోలీస్ ఆధ్వర్యంలో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును జైనూర్ పోలీస్ స్టేషన్ వద్ద గల మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీసులు ఎల్లపుడూ అందుబాటులో ఉంటారని , జైనూర్ గ్రామీణ ఆదివాసీ ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సదుపాయం చాలా సుదూరం గా ఉన్నందున , పేదవారికి వైద్యం అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతోనే ప్రతిమ హాస్పిటల్ వారి సహకారంతో ఈరోజు ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించామని అన్నారు. పాఠశాల విద్యార్థులు యువత ప్రభుత్వ హాస్టల్స్ ను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలపాలి అని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పేదల వద్దకే వైద్యం అనే అంశంతో జైనూర్ లో వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలతో మమేకమై సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తామని, ఏ సమస్య ఉన్న పోలీసులకు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ మెడికల్ క్యాంపు లో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ చెందిన డాక్టర్ కౌశిక్, డా. గీత రెడ్డి, డా.అవినాష్ కుమార్ , డా.విశ్వంత్ , డా.శ్రావణ్ కుమార్, డా. రవీనా, డా. రోషన్ రాజ్ లు పాల్గొని 300 మందిని పరీక్షించి, ఈసీజీ, 2 డి ఇకో ,అల్ట్రా సౌండ్ స్కానింగ్ మొదలగు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, జైనూర్ సీఐ రమేష్, పిఏసిఎస్ చైర్మన్ అను పటేల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్ఐ లు గంగన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాలో...మెక్కుడేనా...?

• రాజధానికి చేరిన మెప్మా అవి నీతి ... అక్రమాల బాగోతం...?
• విచారణకి ఆదేశించిన మిషన్ డైరెక్టర్ .....? • అక్రమార్కుల గుండెల్లో గుబులు ......!



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 12, (ప్రజా జ్యోతి) :** పట్టణ పేదరిక నిర్మూలన పథ కం (మెప్మా) ఆదిలాబాద్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాల వరుస కథనాలపై జిల్లా యంత్రాంగం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలకు దిగలేదు. అంటే జిల్లా అధికారుల తీరుపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రతి పని లో అవినీతి ... అందినంత దం డుకోవడం అన్న అంశాలపై ఇప్పటికే ప్రజాజ్యోతి దినపత్రిక వరుస కథనాలతో సంచలనం సృష్టించింది. ఇంత జరుగుతు న్నా జిల్లా యంత్రంగా ఎందుకు విచారణకి ఆదేశించాలేదో అం తు పట్టని రహస్యంగా మారిం ది. ఇటీవల ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల శంకర్ మున్సిపల్ సమీక్ష సమావేశం లో ఈ అవి నీతి అక్రమాల పై ఆరా తీసి న ట్లు తెలిసింది. ఎమ్మెల్యే ను కూడా సంబంధిత అధికారులు తప్పుదోవ పట్టించి నట్లు స మా చారం. ఇట్టి కథనాల పై ఓ ప్రజాజ్యోతి పాటకుడు స్పం దించి మెప్మా మిషన్ డైరెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఆదిలాబాద్ మెప్మా లో ఇంత జరుగుతున్నా ఎలాంటి చర్య లు తీసు కోకవడం పై ఆయన స్పందించి మిషన్ డైరెక్టర్ కి లే ఖ రాశారు. పత్రికలో వచ్చిన వ రుస కథనాలను ప్రింట్ తీసి అ వినీతి పరులైన మెప్మా సిబ్బం ది పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన ఫిర్యాదు పై స్పందించిన మెప్మా ప్రధాన కా ర్యాలయ అధికారులు సదరు వ్యక్తి కి ఫోన్ చేసినట్టు సమా చారం. ఆదిలాబాద్ మెప్మా లో జరుగు తున్న అవినీతి, అక్ర మాల ఆరోపణలు విచారణ జరిపిస్తున్నామని,తమరి వద్ద గల ఆధారాలను కూడా తమ కు సమర్పించ వచ్చని,సదరు పా టకునికి ఫోన్ కాల్ వచ్చిన ట్టు తెలిసింది. ఇక విచారణ చే పడితే అసలు నిజానిజాలు బయట పడే అవకాశం లేకపోలేదు. ప్రజా జ్యోతి కథనాలపై విచారణ జరుగుతోందని, త్వరలో అక్రమార్కుల పై తప్పకుం డా చర్యలు ఉంటాయని చెప్పారు.

**సిబ్బంది గుండెల్లో గుబులు ......** ? జిల్లా కేంద్రం లో జరిగిన అవి నీతి వ్యవహారం కొంచెం కొంచెం గా రాజధాని వరకు చేరు కుం ది. మెప్మా సిబ్బందికి సంబం దించిన ప్రతి ఒక్కరికి ఈ విష యం వైరల్ అయింది. రాష్ట్ర స్థాయిలో విషయం వైరల్ కా వడం తో ఆదిలాబాద్ మెప్మా సిబ్బంది వెన్నులో వణుకు పు డుతోంది. ఈ విషయం లో వి చారణ జరిగితే ఎం చేయాలి, పట్టణ సమాఖ్య వ్యవహారం , రాత్రి బస కేంద్రాల విషయం లో అడ్డంగా దొరికి పోయే ప్ర మా దం ఉన్నందున ఇప్పుడే మి చేయాలో తెలియని స్థితి లో మెప్మా సిబ్బంది అయోమ య స్తితి లో ఉన్నట్టు సమాచా రం. ఇక ఈ విషయం లో కాపా డాల్సింది రాజకీయమే తప్పా మరో మార్గం లేదని భావించిన సి బ్బంది కాంగ్రెస్ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మొదటి సారి తెలి యక తప్పు చేశా మంటూ, రెం డో సారి ఇలా జరగకుండా జా గ్ర త్తపడతామంటూ వేడు కుం టున్నారని విశ్వసనీయ సమా చారం. ఏది ఏమైనా విచారణ పూర్తయితే గాని అసలు విష యం బయటకు రాదనీ పలు వురు భావిస్తున్నారు. త్వరలో నే విచారణ చేపట్టి సదరు అవి నీతి పరులపై చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.

# ఉచిత వైద్య శిబిరం







**బోథ్, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో బుధవారం హార్వెస్ట్ మినిస్ట్రీస్ ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాభివృద్ధి కమిటీ దన్నూర్ బి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు జయరాజు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందించడమే తమ సంస్థ లక్ష్య మని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రులకు దూరంగా ఉన్న ప్రాంతాలలో, ఆధునిక మైనటువంటి వైద్యం, కంటి, పంటి, కిడ్నీ, ఎముకలు, గుండె, సంబంధిత వ్యాధులకు సహకారం తమ వంతుగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఎక్స్ రే ఈసీజీ,వివిధ రకాల రక్త పరీక్షలు, నిర్వహించడమే కాకుండా వాటికి సరిపడా మందులు సరఫరా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. అంతేకాకుండా ఆదిలాబాద్ జిల్లాలో మారుమూల ప్రాం తాల్లో సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, రానున్న కాలంలో ఈ సేవలను మరింత విస్తరించి ప్రతి గ్రామానికి అందే విధంగా చర్యలు చేపడుతామని తెలియజేశారు. అనంతరం ధన్నూర్ బి గ్రామంలో దాదాపుగా 520 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు రెండు లక్షల రూపాయల విలువైన మందులను ఉచితంగా సర ఫరా చేశారు. ఈ క్యాంపు మొత్తానికి వచ్చిన పేషెంట్లకు ధన్నూర్ గ్రామంలో ఆర్ఎంపీగా సేవలందిస్తున్న, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ ప్రాథమిక ఆరోగ్య పరీక్షలైనటు వంటి బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు గొర్ల సురేందర్, రమణ గౌడ్ ,క్యాంపు నిర్వాహకులు పాస్టర్ పిడుగు సునీల్, హార్వెస్ట్ మినిస్ట్రీస్ కో-ఆర్డినేటర్ శ్రీధర్, హ్యాండ్ ఆఫ్ హోప్ ఇన్చార్జి జంగా జయరాజు, డాక్టర్లు దేవ సహాయం, భార్గవి, స్వాతి, భక్తసింగ్, మనోజ్ఞ, శ్రీధర్, పారామెడికల్ స్టాఫ్, టెక్నీషియన్స్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి కమిషన్ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్. పీటర్ నాయక్ లకావత్, మోరియా చర్చి పాస్టర్, క్రాంతి కుమార్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 319 వఅన్నదాన కార్యక్రమం

జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం






**బెల్లంపల్లి, మార్చి 12(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 319 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 319వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమంలో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత భీమిని వాస్తవ్యులు సంగ్రాస్ ప్రమీల బాయి-భాస్కర్ రావు దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు సంగ్రాస్ బాల సురేందర్ రావు, సంగ్రాస్ సంతోష్ కుమార్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కార్యవర్గ సభ్యులు పనాస వెంకటేష్, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలి





**బెల్లంపల్లి, మార్చి 12(ప్రజాజ్యోతి) :** తాండూరు మండలంలోని కిష్టంపేట, తాండూర్, రాజీవ్నగర్ గ్రామ పంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్డు సందర్శించి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి షెడు తరలించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కార్యదర్శులను ఆదేశించారు. ఇంటి పన్ను 100% వసులయ్యేలా చూడాలన్నారు.. గ్రామ పంచాయతీలలో రికార్డులను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి జి. అనీల్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు ఎం ఉదయ్ కుమార్, డి దివాకర్ మరియు రమాదేవి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



**బోథ్, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాలతో బుధవారం ఎస్సీవర్గీకరణను సుప్రీంకోర్టు తీర్పు ను అనుసరించి శాస్త్రీయ బద్ధంగా అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరసన దీక్షలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కుడాల స్వామి మాదిగ, జిల్లా నాయకులు కారం రవి, మండల కన్వీనర్ అయిన్ల మహేష్, బిక్క రమణయ్య,అన్నేపాగా అశోక్, సదాశివ్, అడ్డిగా ఆశన్న, వికలాంగుల నాయకులు, మ మహిబూబ్, పాయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 12మార్చ్ :** బజార్ హత్నూర్ భవన నిర్మాణ కార్మికుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాసభలు ఆదిలాబాద్ లోని భజరంగ్ ఫంక్షన్ హాల్ లో గత రెండు రోజులుగా జరిగాయి. ఈ సభలలో రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్, ఉపాధ్యక్షులు జాడీ పోచం, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మి నారాయణ లు, ఎస్ విలాస్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి లు ముఖ్య అతి థులుగాహాజరుఅయ్యారు. అనంతరం వీరి సమక్షంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులుగా బజార్ హత్నూర్ మండల కేంద్రం కు చెందిన కీర్తి వెంకట రమణను, ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కు చెందిన గాజంగుల రాజును జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి గా నూతనంగా ఎన్నుకొని ప్రకటన చేశారు,ఈ కార్యక్రమంలో బజారత్నూర్ కేంద్రం నుండి ప్రధాన కార్యదర్శులు భవన నిర్మాణ కార్మికులు మేస్త్రీలు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన గోవర్ధన్‌కు ఘన సన్మానం





**నిర్మల్ టౌన్ మార్చి,12(ప్రజాజ్యోతి) :** నిర్మల్ పట్టణానికి చెందిన రాజనీతి శాస్త్ర లెక్చరర్ గా ఇచ్చోడ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కొండా గోవర్ధన్ కు ఇటీవల హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా పొందారు.రాజనీతి శాస్త్రంలో పొలిటికల్ పార్టీ స్పెషల్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ ఆఫ్ గ్రాస్ రూట్ లెవల్ లీడర్ షిప్ ఇన్ అదిలాబాద్ డిస్టిక్ అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ నాయుడు అశోక్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ను మిత్ర బృందం శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ స్వామి,సాగర్ రెడ్డి, మహేష్,గుమ్ముల ఆశోక్,సాయి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు అరులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్, ఆదిలాబాద్ బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు జి. ప్రవీణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్, ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్-హైదరాబాద్ ద్వారా ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పూర్తి అయిన తరువాత ప్రైవేట్ బ్యాంక్లలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ పూర్తయి 26 సం?ల కంటే తక్కువ వయస్సు ఉన్న అభ్యర్థులు ఈ నెల 15 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఆన్ లైన్ లో www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్/దరఖాస్తు చేసుకోవాలని, అరులైన అభ్యర్థులకు ఏప్రిల్ 12వ తేదీన ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్టో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించవచ్చని, ఆసక్తి, అరత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మహిళలకు రక్షణ కల్పించాలి





**నిర్మల్ టౌన్ మార్చి,12(ప్రజాజ్యోతి) :** నిర్మల్ పట్టణంలోని వైయస్సార్ కాలనీలో మహిళా సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి మాట్లాడుతూ ఐద్వా దేశ వ్యాప్తంగా పట్టణాల్లోనూ గ్రామాల్లో ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యం గా పెట్టుకుంది. ఇది ఎందుకోసం అని అంటే స్త్రీ పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం, అట్లాగే ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం, సమాజంలో ఉన్న అన్ని రకాల అణిచివేతల్ని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని ప్రకటించారు. దేశానికి కొన్ని దశాబ్దాల కిందటే స్వాతంత్రం వచ్చిన భారత రాజ్యాంగంలో స్త్రీ పురుషులకు అనేక హక్కులను ప్రకటించిన ఇప్పటికీ సమస్యలు వెంటాడుతున్నాయి. స్త్రీ పురుషుల మధ్య సమానత్వం లేదు. విద్య వైద్యం ఉపాధి లో ఇంకా స్త్రీల వెనుకబడి ఉన్నారు. సంస్కృతికంగా కూడా స్త్రీలు ఇంకా వెనకబడి ఉన్నారు. చట్టరీత్యా హక్కులున్నా అవేవీ కూడా స్త్రీలకు అందుబాటులో లేవు. వీటికి తోడు అత్యాచారాలు, వరకట్న మరణాలు, కుటుంబంలో హింస బలవంతపు పెళ్లిళ్లు, బాల్యవి వాహాలు ,బహుభార్యత్వం వంటి అనేక సమస్యలు స్త్రీలను వేధిస్తున్నాయి. పేదరికం ఉండనే ఉన్నది. ఈ పరిస్థితుల్లో స్త్రీలు తమకు తాము సంఘటతం కావాలని, తమొక్కరే కాకుండా ఇతర ప్రజాసంఘాలతో కార్మికులు, రైతుల, యువత, విద్యార్థులు వంటి సాధారణ ప్రజాసంఘాలతో కలిసిమెలిసి పనిచేస్తూ, ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి ప్రసాద్ ఉపాధ్యక్షులు బి లలిత,సుజాతతదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంల గోదాము

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి టౌన్, మార్చి 12 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను త్రైమాసిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఎం నుంచి పరమేశ్వర చారి, బీఆర్ఎస్ నుంచి యుగంధర్ రెడ్డి, బిజెపి నుంచి రామన్ గౌడు, అరవింద్, కాంగ్రెస్ నుంచి త్రినాథ్, టిడిపి నుంచి శంకర్, బీఎస్పీ నుంచి భరత్, తదితరులు ఉన్నారు.

# యూనియన్ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం





**గద్వాల మార్చి 12(ప్రజాజ్యోతి ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవనాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సంఘ సభ్యులకు రూ.1 కోటి10 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం వారు శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ గంగాధరం, ఎల్‌డిఎం అయ్యప్ప రెడ్డి, స్టాఫ్ నాగేంద్రబాబు, శివశంకర్, ఆశన్న, అచ్యుత్, పరశు రాముడు, రఘు, రిటైర్డ్ ఉద్యోగి నాగరాజు, దామ రామకృష్ణ, పటేల్ జనార్దన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పట్వారి అరవిందరావు, దీరెంద్ర దాస్, చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలిక వద్దు.. పంచాయతే ముద్దు..!

– చిట్యాల గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని గ్రామస్తులు డిమాండ్

– ఇదివరకే స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డికి గ్రామస్తుల వినతి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 12(ప్రజా జ్యోతి):** మా గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీప చిట్యాల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. 'పురపాలిక వద్దు.. పంచాయతే ముద్దు' అంటూ గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ సభలో కోరారు. గత మూడు రోజుల క్రితమే గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే. మేఘా రెడ్డిని కలిసి గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దని కోరారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియాలో ఈ సమస్య చర్చనీయంశంగా మారింది. బుధవారం చిట్యాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో గ్రామస్తులు స్పెషల్ అధికారి, ఎంపిడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అభివృద్ధి మాటున తమ గ్రామాన్ని వనపర్తి మున్సిపాలిటీలో కలపొద్దన్నారు. ఆ పూటకాపూట సంపాధించుకొని కాలం వెల్లదీస్తున్నామని, ఇప్పుడు మున్సిపాలిటీలో విలీనం చేస్తే తమ బతుకులు ఆగమవుతాయన్నారు. పన్నులు, నల్లాబిల్లులంటూ తమ నడ్డీ విరిచే ప్రయత్నం చేస్తే సహించేది లేదని మండిపడ్డారు. ఇంటి పర్మిషన్ కావాలన్నా.. ఏ చిన్న పని కోసమైనా పనులన్నీ వదులుకొని మున్సిపాలిటీకి వెళ్లాల్సి వస్తదని,తమ బతుకులు బాగుపడాలంటే చిట్యాల గ్రామ పంచాయతీగానే ఉండాలని కోరారు.

# అదృశ్యమైన యువకుడి అస్థిపంజరం లభ్యం





**వనపర్తి ప్రతినిధి, మార్చి 12(ప్రజా జ్యోతి):** మహాశివరాత్రికి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి విపణగ%శీ%డ్ల నుంచి కొందరు వ్యక్తులతో పాదయాత్రగా వెళ్లిన యువకుడు వారి వెంట కొంత దూరం వెళ్లి తాను గ్రామానికి వెళ్ళిపోతానంటూ ఇంటికి చేరకుండా అదృశ్యమై 18 రోజుల తర్వాత యువకుడి అస్థిపంజరం బయటపడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కే రాణి కథన ప్రకారం వీపనగండ్ల గ్రామానికి చెందిన బండారు స్వాములయ్య కుమారుడు బండారు వీరస్వామి (35) ఫిబ్రవరి 23 న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి గ్రామంలోని కొందరు వ్యక్తులు పాదయాత్రగా వెళుతుంటే వారి వెంట వెళ్ళినట్లు తెలిపారు. కొంత దూరం వెళ్లిన తర్వాత వీరస్వామికి నడవడానికి చేతకాకపోవటంతో తిరిగి గ్రామానికి వెళ్లిపోతానని వారితో చెప్పి వెనుదిరిగినట్లు ఎస్ఐ తెలిపారు. శివరాత్రి అయిపోయిన ఇంటికి తిరిగి రాని కొడుకుని గురించి పాదయాత్ర వెళ్లి వచ్చిన వ్యక్తులను తండ్రి స్వాములయ్య ఆరతీయగా అదే రోజు వీరస్వామి తమతో పాటు కొద్ది దూరం వచ్చి ఇంటికి వెళ్లి పోతానని గ్రామానికె వచ్చినట్లు వారు తండ్రికి వివరించినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి తల్లిదండ్రులు బంధువులు వీరస్వామి కోసం వెతికిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం ఉదయం సంపత్ రావు పల్లి శివారులోని గట్టు వద్ద మనిషి ఆనవాలున్న అస్థిపంజరం,దాని ప్రక్కనే బ్యాగు ఉండటం చూసిన కొందరు రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఎస్సై రాణి ఘటనా స్థలం చేరుకుని ఆస్థిపంజరం సమీపంలోనే బ్యాగ్ లో ఆధార్ కార్డు,పాన్ కార్డు, దుస్తులు లభించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, ఆస్థిపంజరం వీరస్వామి దేనని కుటుంబ సభ్యులు కూడా గుర్తించినట్లు ఎస్సై.రాణి తెలిపారు. సంఘటన స్థలంలో లభించిన అస్థిపంజరాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి,తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు వివరించారు.

# ఎమ్మెల్యే సహకారంతో పాఠశాలకు డ్యూయల్ బెంచిలు

– కృతజ్ఞత తెలియజేసిన ఉపాధ్యాయులు

**వనపర్తి,మార్చి12(ప్రజాజ్యోతి):** ఇటీవల వనపర్తి పట్టణంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తగినన్ని బెంచీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు %వా%. చంద్రశేఖర్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి వెంటనే స్పందించి 70 డ్యూయల్ బెంచీలను స్నేహ ఫౌండేషన్ సహకారంతో బుధవారం పాఠశాలకు అందించారు. గతంలో పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీని మరవకుండా అడిగిన వెంటనే స్పందించి విద్యార్థులకు బెంచీలను అందించినందుకుగాను ఎమ్మెల్యేకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఎర్రటి ఎండలో విద్యార్థి తల్లిదండ్రులను నిలబెట్టి మాట్లాడుతున్న టీచర్

– విద్యార్థి తల్లిదండ్రులను లోపలికి అనుమతి లేదంటూ ఎండలో నిలబెట్టి మాట్లాడుతున్నారు

– క్లాస్ వైస్‌గా వాట్సాప్ గ్రూపులు పెట్టడం లేదు

– ఇతర హాస్టల్లో వాట్సాప్ గ్రూపులు పెట్టినారు ఇక్కడ ఎందుకు పెట్టడం లేదు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు

– మా పిల్లలు చదువుతున్నారా లేదా అని మేము ఎవరిని అడగాలి

– ఇవన్నీ అడగాలంటే ప్రిన్సిపాల్ తో మేము సమావేశమైనప్పుడు క్లాస్ టీచర్ల ద్వారా ఆడడం ఉంటుది

– ప్రిన్సిపాల్ ఏ తల్లిదండ్రులతో కూడా స్పష్టంగా మాట్లాడినటువంటి దాఖలు లేవు

– ఒక సమయానికి కలెక్టర్ అపాట్మెంట్ ను దొరుకుతది కానీ ప్రిన్సిపల్ అపార్ట్మెంట్ దొరకడం లేదు

– ప్రిన్సిపాల్ కి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం ఉండదు

**గద్వాల (ప్రజాజ్యోతి). మర్చి 12:** జోగులాంబ గద్వాల జిల్లా పరమాల స్టేజి దగ్గర, ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ కి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చూడడానికి వస్తే ఎలాంటి రెస్పాన్స్ లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్ మరియు స్కూల్ సిబ్బంది, ఎర్రటి ఎండలో నిలబెట్టి మీపిల్లలకి ఎలాంటి అనుమతి లేదు అని నిర్లక్ష్యం చేస్తున్నరు. తల్లిదండ్రులు పిల్లల కోసం వస్తే



కొంచెం కూడా కనికరం లేకుండా ఎర్రటి ఎండలో నిలబెట్టడం మాట్లాడడం జరిగింది మరియు అంత మాత్రమే కాకుండా మేము చెప్పినప్పుడే రావాలి ఎప్పుడు పడితే అప్పుడు వస్తే మేము మీ పిల్లలను చూడడానికి మీకు పర్మిషన్ ఇవ్వం అసలు మీ పిల్లలను చూపియ్యము కూడా చూపియ్యం అని తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది. ఇది విన్న తల్లిదండ్రులు మేము మా పనులు వదిలిపెట్టుకొని మా పిల్లలను చూడడానికి వస్తే చూడడానికి పిలవరా మాపిల్లలకి ఏమైనా అయ్యిందంటే అప్పుడు చెప్తాను మీకథ అంటూ ఆవేదన చెందుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఈ హాస్టల్లో ప్రిన్సిపాల్ మరియు టీచర్లు ఇష్టం వచ్చినట్లుప్రవర్తిస్తూనారు, మేము ఎప్పుడు వచ్చిన ఇలాగనే ప్రవర్తిస్తుంటారు కాబట్టి ప్రిన్సిపాల్ మీద వెంటనే కలెక్టర్ చర్యలు తీసుకోవాలి, అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరడం జరుగుతుంది.

# విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్







**గద్వాల మార్చి12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మొదటి విడతగా 23 మంది విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్,గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలను స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సంతోష్ కంటి అద్దాలను పంపిణీ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్రమాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుకుంటున్నా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి,1784 మంది విద్యార్థులు కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 361మంది విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీలో భాగంగా ఈరోజు బాలికల ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు మొదటి విడతగా కంటి అద్దాలను పంపిణీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆర్ బి ఎస్ కె పథకం కింద విద్యార్థులకు కంటి సమస్యలు,అనిమియా ఇతర ఆరోగ్య సమస్యలను వైద్యనిపులతో గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సమస్యలను అధిగమించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యా కోసం జిల్లాలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతి మండలంలో పదవ తరగతి అనంతరం ఇంటర్,డిగ్రీ విద్యతో పాటు వైద్య కళాశాల,నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యాపరంగా వెనుకబడిన గట్టు కేటి దొడ్డి మండలాల నుండి 9 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడం జరిగిందని,ఒక విద్యార్థికి గద్వాల మెడికల్ కళాశాలలోనే సీట్ లభించింది అని అన్నారు. విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు సరిపోవడం లేదని ఒక విద్యార్థి జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం మరియు ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుండి నిధులు కేటాయించి మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలు బాగా రాసి 10 జి పి ఏ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో వైద్యాధికారులతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కేటి దొడ్డి మండలంలో 25 ఎకరాల స్థలంలో 200 కోట్లతో గురుకుల పాఠశాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కృషితో జిల్లాలోని అన్ని మండలాలలో 40 శాతం విద్యను అభివృద్ధి పరచడం జరిగిందని, ఇందులో భాగంగా గట్టు మండలంలోని 9 మంది విద్యార్థులు మెడిసిన్ కు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాలో మెడికల్ కళాశాలతో పాటు ప్యారా మెడికల్ కళాశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి విద్యను అందించేందుకు ప్రోత్సహించి పాఠశాలలకు పంపాలని కోరారు. జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల తప్ప అన్ని రకాల కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత విద్యకు దూరప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల జిల్లాలోని అన్ని సదుపాయాలతో ఉన్నత విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్, వైద్యశాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్‌లో నయా దందా..!

– రేషన్ బియ్యంతో పాటు కిరాణం సరుకులు తీసుకోవాల్సిందే – లేదంటే రేషన్ బియ్యం రావు

– అక్రమంగా నిల్వ ఉంచిన కిరణం సరుకులు 24 క్వింటల్‌ల బియ్యం పట్టివేత

– నసురుల్లాబాద్ షాప్ నెంబర్ 37లో ఘటన

**జడ్చర్ల : మార్చి 12 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ప్రజా పంపిణీ చౌక ధర దుకాణంలో రేషన్ బియ్యం తో పాటు అక్రమంగా కిరాణం సరుకులు రేషన్ లబ్ధిదారులకు బలవంతంగా అమ్ముతూ నయా దందాకు తెరలేపాడు జడ్చర్ల మండలం లోని నసురుల్లాబాద్ గ్రామంలో 37 వ షాప్ రేషన్ డీలర్ దీంతోపాటు స్టాక్ బుక్ లో నమోదు చేసిన రికార్డు ప్రకారం రేషన్ షాప్ లో ఆరు క్వింటాళ్ల బియ్యం ఉండాల్సింది ఉండగా దానికి అదనంగా 50 సంచుల్లో 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉండడాన్ని గమనించిన గ్రామస్తులు పట్టుకున్నారు దివ్య సదరులేషన్ డీలర్ బ్లాక్ మార్కెట్లోకి అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. గ్రామస్తుల ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎన్ఫోర్స్మెంట్ డిటి ఆదిత్య గౌడ్ గ్రామంలోని 37 వ నెంబర్



షాప్ లో ఆన్లైన్ క్లోజింగ్ స్టాక్ ప్రకారం 12 సంచుల్లో ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం మాత్రమే షాపులో నిల్వ ఉండాలని కానీ షాప్ లో మాత్రం నిబంధనలకు అదనంగా 50 సంచల్లో 24 క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించామని వీటితోపాటు షాప్ లో నిబంధనలకు విరుద్ధంగా కిరాణం సరుకులు అయిన గోధుమపిండి సబ్బులు పప్పులు నూనె ప్యాకెట్లు సర్ఫ్ ప్యాకెట్లు ఇతర కిరాణం సామాన్లు ఉన్నట్లు గుర్తించినట్లు డిటి తెలిపారు ఈ ఘటనపై అక్రమంగా 24 గంటల బియ్యం ఉండడం పై కేసు నమోదు చేస్తామని అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా బయటి కిరాణా వస్తువులు షాపులో లబ్ధిదారులకు బలవంతంగా అంటగట్టడంపై కూడా కేసు నమోదు చేస్తామని తెలిపారు ఘటనపై గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామస్తులు వద్ద వేలిముద్రలు వేపించుకొని బియ్యం తక్కువగా ఇచ్చి కొందరు అమాయకులకు మీకు బియ్యం రాలేదని చెప్పి బ్లాక్ మార్కెట్లో బియ్యం అమ్ముకుంటున్నారని ఆరోపించారు వీటితోపాటు కిరాణం సరుకులను రేషన్ బియ్యం తీసుకుపోయి లబ్ధిదారులకు కిరాణం సార్కులు తీసుకుంటేనే రేషన్ బియ్యం వస్తాయని లేదంటే రేషన్ బియ్యం బంద్ అవుతాయని భయపెడుతూ బలవంతంగా అంటగడుతున్నాడాని ఆరోపించారు. దీంతోపాటు భూమిలేని మగదిక్కు లేని ఆడవారికి అండగా ఉండాలని ప్రభుత్వం అంతోదయ కార్డు జారీ చేసి ఆసరాగా ఉండాలని ప్రభుత్వం చూస్తోంది కానీ నసూర్లబాద్ గ్రామంలోని 37వ షాపు రేషన్ డీలర్ పట్టా పొలాలు ఉన్న పక్కా ఇల్లు ఉన్న రెండు వాహనాలు ఉన్న వారికి అంతోదయ కార్డు కింద 35 కిలోల బియ్యం ఇస్తున్నాడని వీరితోపాటు రేషన్ డీలర్ ఇంట్లో తన అమ్మకు తన తమ్ముడికి ఒకే ఇంటి నెంబర్ పై అంతోదయ మంజూరు చేశారని దీంతో గ్రామంలోని నిరుపేదలకు రావాల్సిన బియ్యాన్ని డీలర్ కుటుంబ సభ్యులకు అక్రమంగా మంజూరు చేసిన అధికారులను కూడా గుర్తించి వారిపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా షాప్ లో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచడంతోపాటు కిరాణం సరుకులను అమ్ముతున్న రేషన్ డీలర్ పై చర్యలు చేపట్టి గ్రామంలో లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా రేషన్ సరుకులను సప్లై చేయాలని కోరారు.

# రైతులకు మెరుగైన విద్యుత్ సేవ లో పొలం బాట

భీమదేవరపల్లి మార్చ్ 12 ప్రజా జ్యోతి
రైతులకు మెరుగైన ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారుల పొలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం కొత్తకొండ సెక్షన్ లో గల ముత్తారం గ్రామంలో చేపట్టామని



హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్ తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్యూర్ కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అలాగే కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నికగా లో వోల్టేజ్ సమస్య ఉండకుండా దోహద పడతాయన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్లోని డి ఈ టెక్నికల్ అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని, రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కల్పించి చైతన్యం కల్పిస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగా వంగిన పోలును సరి చేయడం లూజు లైన్లను స్టినింగ్ చేయడం , లైన్లకు అడ్డు వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించడం జరిగిందన్నారు . ఇట్టి కార్యక్రమంలో భీమదేవరపల్లి ఏడిఈ రాజేశ్వరరావు, ఏ ఈ శిరీష్ కుమార్, సబ్ ఇంజనీర్ సుదర్శన్, లైన్ ఇన్స్పెక్టర్లు సంపత్, దాసు,లైన్మెన్ వెంకటరెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్లు రామకృష్ణ,అరవింద్, సంతోష్,దినేష్, రాజకుమార్,నవీన్,సాంబయ్య, రాజిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# మండలంలో చలివేంద్రం ప్రారంభించిన బీజేపీ నాయకులు

భీమదేవరపల్లి మార్చి 12 ప్రజా జ్యోతి: ప్రజల దహర్తి తీర్చుటకు బిజెపి నాయకులు మండలంలో పలు గ్రామాలలో చలివేంద్రాలను ప్రారంభించారు. మండల కేంద్రంలో రాష్ట్ర బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాన్ని మండల బీజేపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుసగా నాల్గవ సంవత్సరం ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాన్ని బీజేపీ నాయకులు ప్రారంభించారు. బాటసారులు,ప్రజలు,ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఎంత గానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి,సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య,ఉసకోయిల కిషన్,సదానందం,బుర్ర శివసాగర్ ,వీరన్న,అయిత సాయి తేజ,శ్యామ్,కంకల సదానందం,బైరి సదానందం,సతీష్,శ్రీకాంత్, మాడుగుల అజిత్,శివకుమార్,అరుణ్,రాజు,శ్రీనివాస్,రమేష్,అరుణ్, సురుగురి విష్ణు,పోలు దిలీప్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల వర్గీకరణ జరిగేంతవరకు ప్రభుత్వ ఉద్యోగాల నియమకం ఆపాలి

భీమదేవరపల్లి మార్చ్ 12 ప్రజా జ్యోతి:
షెడ్యూల్ కులాల వర్గీకరణ జరిగేంతవరకు ప్రభుత్వ ఉద్యోగాల నియామకం నిలుపుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. గత మూడు రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్



నాయకులు మాట్లాడుతూ మండల లోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1 ,గ్రూప్ 2, గ్రూప్ 3 లతోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరాహార దీక్షకు మద్దతుగా తెలంగాణ అంబేద్కర్ సంఘ నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్పాలా ప్రకాష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కడారి ప్రభాస్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ , కండే సుధాకర్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఐలపాక స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ధ్యానోత్సవం..

ఆత్మకూరు, మార్చి 12 (ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రామ చంద్ర మిషన్, హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన ధ్యాన శిక్షణ బుదవారం ముగిసింది. అభ్యాసకులకు ధ్యానం లో మెళకువలను అందించారు. ఈ సందర్భంగా శ్రీ రామ చంద్ర మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ శారద మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనం లో ధ్యానం అవసరం అన్నారు. ధ్యానం తో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని నిత్యం ధ్యానం చేయడం అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమం లో శ్రీ రామ చంద్ర మిషన్ మేనేజర్ వెంకటస్వామి, శిబిరం కన్వీనర్ టింగిలికారి సత్యనారాయణ, కరివేద సమ్మిరెడ్డి, పోలు రాజేష్ కుమార్, నాగబండి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ల పై ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రి

## హసన్ పర్తిలో రిలే నిరాహార దీక్షలు

హసన్ పర్తి, మార్చి-12(ప్రజాజ్యోతి)
ఎం ఎస్ పి. (%వీంజూ%) సీనియర్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హసన్ పర్తి రెవెన్యూ ఆఫీసు ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నవి. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరేపల్లి పవన్ మాదిగ మాట్లాడుతూ ఆగస్టు 4న నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణను స్వాగతించి వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేసే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు కు ప్రత్యేక ఆర్డినెరసి చట్టాన్ని తెచ్చి మాదిగలకు మరియు ఉప కులాలకు న్యాయం చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి. మాలల ఒత్తిడికి తలోగ్గి అత్యంత ప్రాధాన్యం కలిగిన గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 తో పాటు అనేక ఉద్యోగాలలో మాలలకు దోచి పెట్టే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుంది. తన ఇచ్చిన మాటను నిలుపుకోవాలని. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని



యూనివర్సిటీలలో గాంధేయ మార్గంలో మాదిగ విద్యార్థులు నిరాహార దీక్షలు. చేస్తుంటే అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టి నియంత పాలన కొనసాగిస్తున్నాడు రాబోవు స్థానికల సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు మరియు ఉప కులాలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల్లోనే శాస్త్రీయంగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చట్టం చేసి ప్రకటించిన ఉద్యోగ నియమా కాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ దీక్షలను సందర్శించి సంఘీభావం తెలిపిన ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, ఎమ్మార్పీఎస్ ఉమ్మడివరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు. కొయ్యడ మల్లేష్ మాదిగ సంఘీభావం ప్రకటించారు. దీక్షలో రాజారపు బిక్షపతి, మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు.నమిండ్ల సూర్యం, మాదిగ జిల్లా నాయకులు సందెల యాదగిరి, మాదిగ ఎం ఎస్ పి మండల కన్వీనర్ తాళ్ల సంపత్ మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు వెల్తూరి మహేష్ మాదిగ,నదునూరి గోపి మాదిగ,నమిండ్ల ప్రసాద్ మాదిగ,మేకల మహేందర్ మాదిగ, రామంచ సంపత్, వంశీ, తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఆందోళన చెందవద్దు,వారి పంటలకు రక్షణగా ఉంటాం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,

శాయంపేట మార్చ్ 12 ప్రజా జ్యోతి :
రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని వారి పంటలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్షణగా ఉంటామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే చలివాగులో



పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని ధర్నా నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి, ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి పంటలకు కాంగ్రెస్ మండల నాయకులు రక్షణగా ఉంటారని భరోసా ఇచ్చారు. భూగర్భ జలాలు అడుగంటిన తరుణంలో చలివాగులో నీటి లెవెల్స్ తగ్గడం జరిగిందని, అందుకు రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలతో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నీటి లిఫ్టింగ్ నిలిపివేయించడం జరిగిందని గుర్తు చేశారు. చలివాగు కాలువల మరమ్మత్తులు జరుగుతున్న తరుణంలో క్రాప్ హాలిడే ప్రకటించినప్పటికీ రైతుల విజ్ఞప్తి మేరకు జాలు కలువ ద్వారా నీటిని విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా చలివాగు ను అడ్డుపెట్టుకొని చాపల వ్యాపారం చేశారని, కట్ట ఎత్తుగా పోయిస్తానని హామీ ఇచ్చి గెలిచాక విస్మరించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చలివాగులో నీటి లెవెల్స్ తగ్గిపోయినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ధర్నా చేస్తే అక్రమ కేసులు నమోదు చేయించిన హీన చరిత్ర వారిదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, వలి హైదర్, దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, ఆదిరెడ్డి, లడే రాజ్ కుమార్, ఐలయ్య, కట్టయ్య, మార్కండేయ, డిటి రెడ్డి, బాసవి రవి, సదయ్య, జక్కుల నరేష్, రాజు, జగన్, రాజయ్య, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.బి

# మంచి భవిష్యత్తు కై విద్యార్థులు కష్టపడి చదవాలి

## విద్యార్థులకు పరీక్షా పాడ్స్ పంపిణి

హసన్ పర్తి, మార్చి-12(ప్రజాజ్యోతి):
హసన్పర్తి నగరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకి మేకల వంశవేదిక అధ్యక్షుడు యుగేందర్ ఆధ్వర్యంలో హసన్పర్తి ప్రభుత్వ పాఠశాలలో బాల,బాలికలకి పరీక్షపాడ్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బీఆర్ఎస్ హసన్పర్తి 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ హాజర్కెనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులకి ఉడుతాభక్తిగా నూతన ఉత్సాహాన్ని




కలుగచేస్తు 10వతరగతి విద్యార్థులకి మంచి ప్రోత్సాహాన్ని అందించిన మేకలవంశవేదిక సభ్యులని అభినందించారు. విద్యార్థులు మంచి గ్రేడ్ మార్కులు సాదించి పాఠశాలకి తల్లిదండ్రులకి మంచి పేరుసాదించి ఉన్నతమ్కెన విద్యార్థులుగా అందరిమన్ననలు పొంది ఆదర్శంగా నిలువాలని వారు కోరారు. పాఠశాలలకి, విద్యార్థులకి నా వంతు సహాయసహకారలు అందించే ప్రయత్నం చేస్తామని వారు అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు సుమాదేవి,విజయలక్ష్మీ,ఫిజికల్ డైరక్టర్స్ ఉపాధ్యాయులు శీలం పార్ధసారధి, వాసుదేవరావు,బోనగిరి రాములు,ఎన్.ఎస్ ఫౌండేషన్ సభ్యులు గోడిశాల రవిప్రసాద్, ఇమ్మడి రాజేందర్, పుల్ల నరేష్, జన్ను సంతోష్, వేల్పుల సాయి,మేకలవంశవేదిక ప్రదాన కార్యదర్శి హరిశంకర్, కోశాదికారి శోభన్, ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శి సిద్దార్థ, కార్యవర్గ సభ్యులు రాజేందర్ గార్లతో తదితర నగర పురప్రముఖులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో డైరెక్టర్ ని ప్రమర్శించిన సూర్య

మంగపేట మార్చి 12 ప్రజాజ్యోతి:
ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి,



రమణక్కపేట సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ వరంగల్ లోని లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచనల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య బాలకృష్ణను పరామర్శించి వైద్యులతో మాట్లాడి బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాల్సిందిగా సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, మాజీ సర్పంచ్ లు కోరం అబ్బయ్య, సున్నం ఆనందం, నాయకులు ఎండీ సలీం ఖాన్, వేణు, రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# "బేటి బచావో,బేటి పడావో" పై అవగాహన కార్యక్రమం

మరిపెడ,మార్చి12(ప్రజాజ్యోతి)
మహబూబాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళా సాధికారత కేంద్రం,మహబూబాబాద్ వారు మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా వారి కుటుంబాన్ని,సమాజాన్ని అభివృద్ధిలోకితీసుకురావాల్సినటువంటితెలివితేటలుపెంపొందించుకుంటారని అన్నారు."బాలికలను బతకనిద్దాం, బాలికలను చదవనిద్దాం" అని అన్నారు.కార్యక్రమానికి విచ్చేసి, ప్రసంగించిన వారి యొక్క సలహాలు సూచనలు పాటించి తగిన రక్షణ పొందాలని కోరారు.కార్యక్రమంలో విశిష్ట అతిథి ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మహేశ్వరి, జెండర్ స్పెషలిస్టు అరుణ,సౌజన్య, ఫైనాన్స్ లెటరసి స్పెషలిస్ట్ సంధ్యారాణి లు బి.బి.బి.పి.ప్రాముఖ్యత, డి.హెచ్.ఈ.డబ్ల్యూ. ప్రాముఖ్యత, బాల్య వివాహ ముక్తు భారత్, లింగ సమానత్వం,మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్,పోక్సో యాక్ట్ మొదలగు విషయాల పైన అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలు




ఉంటే టోల్ ఫ్రీ నంబర్లు181,100,1098,1930,14567 లకు కాల్ చేసి తెలియజేయాలన్నారు. ఈ నంబర్లు రోజులో 24 గంటలు అందుబాటులో ఉంటాయని,ఫిర్యాదు చేసిన గంటలో సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీశైలం,నెహ్రూ,స్వప్న,శౌరి, ప్రసాదరావు,జహేదా,అనిత, రాజకుమారి,సుధా,భువనేశ్వరి,శంకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగల పట్ల కపట ప్రేమ చూపెడుతున్న ప్రభుత్వం

## ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ

రఘునాథపల్లి, మార్చి 12 ( ప్రజాజ్యోతి)
రఘునాథపల్లి మండల కేంద్రంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన



దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఇట్టి దీక్షలను ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ మరియు ఎంఈఎఫ్ మండల నాయకులు బైరపాక శ్రీనివాస్ మాదిగ పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం జేరిపోతుల సుధాకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగల అభీష్టం మేరకు మర్చిపోకుండా వ్యతిరేకంగా పనిచేసిన ఏ ప్రభుత్వానికైన మాదిగలు రాజకీయంగా గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలపై కపట ప్రేమ చూపెడుతుందని నోరు నవ్వితే నొసలు వెక్కిరించిన విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని.. ఈ ప్రభుత్వం మాదిగలకు చెప్పున్నదొకటి అమలు చేస్తున్నది ఒకటని 2004 లో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రద్దు పరిచిన వెంటనే అమలుపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం. 2024లో అదే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చు అంటే తీర్పు వచ్చి ఆరు నెలలు దాటిన ఎందుకు అమలు చేస్తలేదు మాదిగ మాదిగ ఉపకులాలకు జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. ఏదేమైనా భవిష్యత్తులో మాదిగలకు ద్రోహం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రాజకీయంగా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మాదిగల మీద ఉందని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి అరూరి దయాకర్ మాదిగ, తూడి తిరుమలేష్ మాదిగ, జేరిపోతుల సతీష్ మాదిగ, మచ్చ అశోక్ మాదిగ, జేరిపోతుల ప్రణయ్ మాదిగ, శాగ రాకేష్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు ద్యావర బిక్షపతి, నకీర్త మల్లయ్య , పానుగంటి బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిసమస్యకు బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి నిర్లక్ష్యంతోనే చెక్ డ్యాములు ధ్వంసం**

**పాలకుర్తి ఎమ్మెల్యే పై బిఆర్ఎస్ నాయకులే దుష్ప్రచారాలు చేయించారు**

తొర్రూరు, మార్చి 12 ( ప్రజా జ్యోతి )
సాగునీటి సమస్యలు తలెత్తి మా పొలాలు ఎండిపోవడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని తొర్రూరు మండలం సోమవరపుకుంట తండాకు చెందిన రైతులు వాపోయారు. అన్నారు. బుధవారం సోమర్ పుట తండా రైతులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి




ఎర్రబెల్లి దయాకర్ రావు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకొని చెక్ డాములు నాణ్యత లోపంగా నిర్మించారని,ఆ చెక్ డ్యాములు నాణ్యత లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయని వాపోయారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.

# ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించి అమలు చేయాలి

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ.**

రాయపర్తి, మార్చి 12, ప్రజా జ్యోతి.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పిన ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలని, మాదిగల ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఎస్సీ వర్గికరణ అమలు చేసేంతవరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను నిలిపివేయాలని, త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని ఎమ్మార్పీ.ఎస్ ఎం.ఎస్పి రాష్ట్ర నాయకులు



కందికట్ల విజయ్ తెలిపారు. బుధవారం ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు అధ్యక్షతన దీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. దీక్షలో పాల్గొన్నవారు కందికట్ల శ్రీనివాస్ మాదిగ ,గాదే సురేష్ మాదిగ, తాటికాయల మహేష్ మాదిగ, అయిత చరణ్ మాదిగ, గాదె యాకయ్య మాదిగ, అయితే సందీప్ మాదిగ, ఎలుకట్టే అజయ్ మాదిగ, పాల్గొన్నారు. ఈ దీక్షకు మద్దతుగా మల్లెల నరసింహామూర్తి నూనె అనిల్ సంఘీభావం తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

గరిడేపల్లి,మార్చి 12(ప్రజా జ్యోతి):
గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ



సందర్బంగా కలెక్టర్ గా కుర్ర జాస్మిక,డీఈఓ గా జె.హరిక, ఎంఈఓ గా కె.యమున, ప్రధానోపాధ్యాయులు గా కె.రమ్యశ్రీ,మరో పది మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం పి.వీరస్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు.అనంత రం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.వీరస్వామి,ఉపాధ్యాయిని డి.కవిత,విద్యార్థిని, విద్యార్దులు,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలియని లింకులు ఓపెన్ చేయొద్దు
### ఎఫ్ ఎల్ సి జగదీష్

నేరేడుచర్ల,మార్చి 12 ( ప్రజా జ్యోతి)
ఆఫర్ల పేరుతో ఆన్లైన్లో వచ్చే తెలియని లింక్లని ఓపెన్ చేసి మోసపోవద్దని ఎఫ్ ఎల్ సి జగదీష్,రాజశేఖర్ రెడ్డి సూచించారు.నేరేడు చర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మేడారం






గ్రామంలో డిజిటల్ లావాదేవిలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత లింక్లు కలిగి ఉన్న ఎస్ఎంఎస్, ఈమెయిల్ని వెంటనే డిలిట్ చేయాలన్నారు. ఆర్థిక వివరాల ధృవీకరణ కోరే వెబ్సైట్ను నిర్ధారించుకోవాలన్నారు. వ్యక్తిగత వివరాలని లేదా బ్యాంకు సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దని సూచించారు.తెలియని లింక్లను క్లిక్ చేయడంతో మీ బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుందన్నారు.డబ్బులు అడిగే అపరిచత వ్యక్తుల కాల్స్,ఈ మెయిల్లకి సమాధానం ఇవ్వొద్దన్నారు. పెద్ద మొత్తంలో రాబడుల ఆశ చూపేవారి వెబ్సైట్స్ యాప్ ల వివరాలని తనిఖీ చేసుకోవాలన్నారు.క్యూఆర్ కోడ్ ఉపయోగించి చెల్లింపులు చేసే సమయంలో స్క్రీన్పై పేరు సరి చూసుకోలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నేరేడుచర్ల శాఖ మేనేజర్ సిద్దార్థ,ఫీల్డ్ ఆఫీసర్ శంకర్,ఆఫీస్ అసిస్టెంట్ సైదులు,బ్యాంకు మిత్ర శ్రీను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

నాంపల్లి,మార్చి,12(ప్రజా జ్యోతి):
మండల నూతన ఎంపీడివో గా బదిలీపై వచ్చిన పల్లి వెంకట రామకృష్ణా శర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పంచాయతీ



కార్యదర్శులు, సిబ్బంది స్వాగతిస్తూ శాలువా కప్పి, బొకే తో ఘనంగా సన్మానించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. గతంలో నాంపల్లి మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన మేరి స్వర్ణకుమారి సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ సీఐగా శివశంకర్ నాయక్ బాధ్యతల సేకరణ

కోదాడ టౌన్, మార్చి 12 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగా శివశంకర్ నాయక్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సిఐ రాము హైదరాబాద్ సిటీ కమిషన్ రేటుకు కు బదిలీ కావడంతో నల్లగొండ పిసిఆర్ లో పనిచేస్తున్న శివ



శంకర్ నాయక్ కోదాడ టౌన్ కు బదిలీ అయ్యారు ఏర్పడ్డ ఖాళీ లో ఆయన నియామకపు ఉత్తర్వు లు పొందారు. ఈ సందర్భంగా సిఐ శంకర్ నాయక్ మాట్లాడుతూ. అందరు సహకారంతో కోదాడ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. కాగ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన శివశంకర్ నాయక్ కు సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపాలి

- ఎండిని పంటపోలాలకు ఎకరానికి రూ.30 వేలు ఇచ్చి రైతులను, కౌల్ రైతులను ఆదుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

భువనగిరి రూరల్ మార్చ్,12(ప్రజాజ్యోతి)
వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలు





ద్వారా మదీన చెరువును నింపి రైతాంగానికి సాగునీరు, పశువులకు మేకల తాగునీరు అందించాలని, ఎండిన వరి పంట పొలాలకు ఎకరానికి రూ.30 వేలు ఇచ్చి రైతులను, కౌల్ రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు బుదవారం సిపిఎం పోరు బాటలో భాగంగా భువనగిరి మండలం హన్మాపురం, గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఎండి పోయిన మదీనా చెరువును వరి పొలాలను,రైతులతో కలిసి పరిశీలన చేసినారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపితే ఎండిపోయిన బోర్లలో నీళ్లు వచ్చి వరి పంట పొలాలకు ఉపయోగపడుతుందని, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తాగడానికి నీరు కూడా దొరుకుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణంఆచెరువును నింపాలని,ఆవులకు మేకలకు నీళ్ల తాగడానికి తొట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు.చాలామంది రైతులు అప్పులు తెచ్చి సాగు చేస్తే బోరుబావులు ఎండిపోయి పెద్ద ఎత్తున పొలాలు ఎండిపో తున్నాయి దీనితో అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికీ కొందరికి రుణమాఫీ గాక,రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వరి పొలాలు ఎండి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం,రైతాంగానికి, కౌలు రైతులకు మేమున్నామని భరోసా కల్పించడానికి గ్రామాలలో అధికారులను పంపించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలన చేసి ఎకరానికి 30 వేల రూపా యలు ఇచ్చి ఆదుకోవాలని నర్సింహ కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా శాఖా కార్యదర్శి మోటె ఎల్లయ్య, సభ్యులు తోటకూరి గణేష్, తోటకూరి నాగరాజు తోపాటు రైతులు ఎర్రబోయిన అంజయ్య, ఎర్రబోయిన మల్లయ్య ఎర్రబోయిన ఐలయ్యవడ్లకొండ బాలరాజు ఎర్రబోయిన నర్సింహ,బండి నర్సింహ, మూడుగుల అంజయ్య, నాయిని బాలయ్య,దుర్గం సురేష్ దుర్గం శ్రీశైలం, ఎర్రబోయిన కిష్టయ్య, ఎర్రబోయిన మల్లయ్య, బుచ్చాలరాజు,గోమారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## “దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకం కింద గ్రామస్తులకు అవగాహన కల్పించాలి

### గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):
“దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం రంగుండ్ల తండాను సందర్శించారు. ఈ పథకం కింద పనులు



చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. “దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకం కింద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ పథకంలో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పనులు చేపట్టడం, కనీస వసతులు ఏర్పాటు చేయడం వంటివి ఆయా శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద మిరప పంటకు సంబంధించి ఒక యూనిట్ ను ఏర్పాటు చేయాలని, వ్యక్తిగతంగా చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం ద్వారా చేపట్టే పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలలో” దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత





సంవత్సరం నవంబర్ 15న లాంఛనంగా ప్రారంభించగా, జిల్లాలో ఈ పథకం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పైలెట్ పద్ధతిన ముందుగా రంగుండ్ల తాండను ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన మౌలిక వసతులపై అధికారులు, గ్రామస్తులతో సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి గిరిజన అభివృద్ధి అధికారి మరియు గృహ నిర్మాణ శాఖ పి డి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు వృథా కాకుండా, రబి సాగు కు పంటలన్నింటికీ నీరందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఎక్కడా పంటలకు ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు సాగునీటిని నియంత్రించాలి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండా వద్ద ఏ ఎంఆర్పి కింది డి- 8, 9 కాలువలను పరిశీలణ

నల్గొండ మార్చి 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):
ఎట్టి పరిస్థితులలో సాగునీరు వృధా కాకుండా, రబి సాగులో ఉ



న్న పంటలన్నింటికీ నీరందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండా వద్ద ఏ ఎంఆర్పి కింది డి- 8 ,9 కాలువలను పరిశీలించారు. ఎక్కడా పంటలకు ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు సాగునీటిని నియంత్రించాలని, ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా సాగునీరు వృధా అవుతున్నట్లయితే వెంటనే నియంత్రించాలని, అవసరమున్న చోట సాగునీరు క్రమబద్ధీకరిస్తూ అందించాలని చెప్పారు. కాగా డి 8,9 ద్వారా సుమారు 36 కిలోమీటర్ల పరిధి ఉండగా, 27 వ కిలోమీటర్ల వరకు సాగునీరు ఎలా వస్తున్నదో కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ఆయకట్టు చివరి భూములకు నీరు వెళుతున్న క్రమాన్ని ఆమె పరిశీలించడమే కాకుండా, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఇంకా ఎన్ని రోజులకు పంట కోతకు వస్తుందని ప్రశ్నించగా....? నెల రోజుల్లో కోతకొస్తుందని రైతులు తెలిపారు. అయితే రానున్న 20, 25 రోజులు సాగునీటిని క్రమబద్ధీకరిస్తూ అందించినట్లయితే రైతుల పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బయట పడతారని, ఈ విషయంపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులు సైతం పంటకాలువలను తెంపకుండా చూడాలని, నీటిని మళ్లించవద్దని, కాలువలకు గండ్లు కొట్టవద్దని, ఒకవేళ ఎవరైనా కాలువలకు గండ్లు కొట్టి నీరు మళ్ళించుకోవడానికి ప్రయత్నించినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో రైతులు పూర్తి సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ ఆఫీసర్ గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదన్ కుమార్, వ్యవసాయ అధికారి , ఇంజనీరింగ్, తదితర అధికారులు పాల్గొన్నారు



## అంగన్వాడి టీచర్లు పిల్లలు హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కోదాడ టౌన్, మార్చి12 (ప్రజా జ్యోతి):
అంగన్వాడి టీచర్లు పిల్లల హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోదాడ ఐసిడిఎస్ సిడిపిఓ పారిజాత అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఐసిడిఎస్



కార్యాలయంలో కోదాడ మండల అంగన్ వాడి టీచర్లకు పిల్లల చట్టాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్యం బాలల హక్కు అని బాలల హక్కుల ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సమాజంలో పిల్లలపై జరిగే లైంగిక అఘాయిత్యాలపై చట్టపరమైన శిక్షలను వివరించారు. అనంతరం పిల్లల హక్కులు తెలిపే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోగ్రేడ్ వన్ సూపర్వైజర్ సూర్య కళ ,గ్రేడ్ 2సూపర్వైజర్ రమణ,పోషణ అభియాన్ సిబ్బంది ఫరీద్, ఐసీపీఎస్ సాగర్, ఉన్నారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజీ తక్షణమే నిర్మించాలి

### నాంపల్లి చంద్రమౌళి సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి

నాంపల్లి,మార్చి,12(ప్రజా జ్యోతి): మండలంలోని పస్నూరు గ్రామంలో ప్రజా పోరు బాటలో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ కాలనీలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ పస్నూరు లో హైస్కూల్ పక్కనే ఉన్న ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు నిర్మించి డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలని, గతంలో వర్షపు నీళ్ళు ఇంట్లోకి వస్తున్నాయి. బురద



చిత్తడిగా ఉండి దోమలు చేరేవని కాలనీవాసులు అన్నారు. అధికారులు పరిశీలించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు. భూమి సమస్యతో ఏండ్ల తరబడి ఇబ్బందులకు గురవుతున్న రైతులని ఇప్పటికైనా భూ సమస్య పరిష్కరించాలని గ్రామంలో రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు పెన్షన్ రానివారికి ఇవ్వాలని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా నాలుగు గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు, కలెక్టరేట్ ముందు మహా ధర్నా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము ముఖేష్, అందుగుల రాములు, బిక్షమయ్య, పర్వతాలు, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమ్మర అభివృద్ధికి సహకరించండి

### మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిని కలిసిన తమ్మర నాయకులు

కోదాడ టౌన్, మార్చి 12 (ప్రజా జ్యోతి):



కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తమ్మరలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని తమ్మర అఖిలపక్ష నాయకులు బుధవారం హైదరాబాదులో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రధానంగా నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తమ్మర పిఏసిఎస్ ను కోదాడలో కలపడం వలన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోదాడ నుంచి తొలగించి తమ్మరలో కొనసాగే విధంగా చూడాలన్నారు. రెండవ భద్రాద్రిగా పేరుందిన తమ్మర రామాలయం కళ్యాణమండపం నిర్మించి, కోనేరును పునరుద్ధరించాలన్నారు. డ్రైనేజీలు,సిసి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని కోరారు. అనంతరం సీతారామచంద్ర స్వామి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సామినేని నరేష్, బొల్లు ప్రసాద్, కనగల రాధాకృష్ణ, కనగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఎనిమిది తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా భరత్, ఉపాధ్యాయులుగా, లహరి, కేశవర్ధన్, చరణ్, భార్గవి, సహస్ర, భవాని, దివ్య, పీఈటీగా విష్ణు, అటెండర్‌గా ధనుష్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠాలు బోధించడం వలన నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజనేయులు, చంద్రమోహన్, శార్వాని, వినీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మొల్ల మాంబ జయంతిని విజయవంతం చేయాలి

– కుమ్మర సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వద్ద నిర్వహించే మొల్లమాంబ జయంతి కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి కుమ్మర్లు హాజరై విజయవంతం చేయాలని కుమ్మర్లసంఘం జిల్లా అధ్యక్షులు కుమ్మరి రాములు, దకూరి మోహన్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 వ శతాబ్ది కాలానికి చెందిన మొల్ల మాంబ అనగారిన వర్గాలను చిన్న చూపు చూస్తున్న ఆ రోజుల్లోనే రామాయణాన్ని సులభతరంగా ఉండాలనే ఉద్దేశంతో తెలుగులో అనువదించి కుమ్మరి కులానికి ఆణిముత్యముగా నిలిచారనీ అలాంటి మొల్ల మాంబ జయంతిని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించే కార్యక్రమానికి కుమ్మరులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు.

## రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డికి సన్మానం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా నియామకమై న ఆర్కే విద్యా సంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి ని కామారెడ్డి రక్తదాతల సమూహం ఫౌండర్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకే మొట్టమొదటిసారిగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా డాక్టర్ జైపాల్ రెడ్డి నియామకం అభినందనీయమని,వేసవి కాలాన్ని దృష్ట్యా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను,మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** బుధవారం బిక్నూర్ మండలం ర్యాగట్ల పల్లి గ్రామంలో లబ్ధిదారురాలు నాగి వనజ భరత్ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన దానిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం పనులు ప్రారంభించాలని తెలిపారు. అర్హత గల వారిని గ్రామ సభల ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, లబ్ధిదారులకు ఉన్న ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టి,త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. బిక్నూర్ మండలంలో 145 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీఓ రవికిరణ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### విద్యార్థిని చితక బాదిన ఉపాధ్యాయుడు

## తలకు, చేతికి తీవ్ర గాయాలు

**భీంగల్ మార్చి 12 ప్రజాజ్యోతి** క్లాస్‌లో అల్లరి చేస్తున్నాడని అగ్రహానికి లోనైన ఉపాధ్యాయుడు అదుపు తప్పాడు. నిగ్రహం కోల్పోయిన అతను విద్యార్థిని విచక్షణ రహితంగా చితక బాదాడు. భీంగల్ మండలం పల్లికొండ ఉన్నత పాఠశాల లో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి లోకాయి నవీన్, మౌనిక కుమారుడు లోకాయి రిషి సెవెన్త్ క్లాస్ చదువుతున్నాడు. పాఠశాల లో ఫీజికల్ సైన్స్ చెబుతున్న ఉపాధ్యాయుడు భూమేశ్వర్ తన క్లాస్ లో అల్లరి చేస్తున్నాడని రిషిని తీవ్రంగా కొట్టాడు. తీవ్ర గాయల పాలైన విద్యార్థి ఇంటికి వెల్లి తల్లి, తండ్రులకు విషయం చెప్పడంతో గాయలపాలైన రిషి ని భీంగల్ లోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్నారు.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు రావలసి ఉంది. స్టూడెంట్ రిషిని అల్లరి చేస్తున్నాడనే కారణంతో తీవ్రంగా గాయపరిచిన టీచర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్యూఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెహమాన్ డిమాండ్ చేశారు. నేడు పాఠశాల లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఫర్టిలైజర్ల ఎదుట రైతుల ఆందోళన

– నకిలీ విత్తనాలతో నిండా మునిగిన రైతులు



**భీంగల్, మార్చి 12 ప్రజాజ్యోతి** మండలంలోని గోన్ గొప్పుల గ్రామానికి చెందిన రైతులు స్థానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల ఎదుట ఆందోళన చేశారు. ఫర్టిలైజర్ యజమానులు రైతులకు ఇచ్చిన విత్తనాలు సమయం మించిపోతున్నా మొలక రావడం లేదన్నారు. 120 నుండి 130 రోజుల్లో రావలసిన మొలక ( గింజ ) దాటి పోతున్నా రావడం లేదని కేవలం వరి పైరు పచ్చగానే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ యజమానులు శ్రీరామ, కావేరి కంపనీ పేరిట కూనరం రకం వరి విత్తనాలు స్థానిక రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. వీటిని కొనుగోలు చేసిన రైతులు పంట చేతికి వచ్చే సమయం దాటిపోతున్నా ఎలాంటి మొలక ( విత్తు ) కూడ రాక పోవడం తో నష్టపోయినట్టు గుర్తించారు. నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను నష్ట పోయేలా చేసిన ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు, కంపనీ లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన సుమారు వందమంది రైతులు ఆందోళన లో పాల్గొని, కావేరి, శ్రీరామ సీడ్స్ కాలి బ్యాగ్ లను ప్రదర్శించారు. నట్టేటా మునిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

### వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా

## ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్యం, పంచాయతీ, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వేసవి కాలంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురయిన వాటిని వెంటనే ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, జనరల్ ఆసుపత్రులలో అవసరమైన మందులు, ముఖ్యంగా ఒ.ఆర్.ఎస్. పాకెట్ లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేసవి కాలంలో చేయకూడనివి, చేయదలచినవి ప్రజలకు వివరించి విధంగా కరపత్రాలను ప్రచురించి పంపిణీ చేయాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో, ముఖ్యంగా ప్రజల రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలు ఏర్పాటుచేయాలని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిరంతర నీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి సిబ్బందికి ఫైర్ సేఫ్టీ పై శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లోనే కాకుండా బాన్సువాడ లో సదరం క్యాంపు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, టి జి ఎం ఐ డి సి పొల్యూషన్, మున్సిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం (ఐఎన్‌సిడిఐఎస్)ను సందర్శించిన ప్రిన్సిపల్ జియో ఇన్ఫర్మాటిక్స్ అధ్యాపకులు





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం లోని జియో ఇన్ఫర్మాటిక్స్ విభాగం అధ్యాపకులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో భారత దేశ మహాసముద్ర సమాచార కేంద్రం(ఐ ఎన్ సి డి ఐ ఎస్) ను సందర్శించారు. అక్కడ సమాచార సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. గ్లైడర్స్ ద్వారా, రాడార్స్ ద్వారా సమాచారం సేకరించి వివిధ శాఖలకు చెరవేస్తున్న విధానం తెలుసుకున్నారు. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం సౌత్ క్యాంపస్ జియో ఇన్ఫర్మాటిక్స్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడానికి చర్చలు చేసినట్లు ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్,డా.ప్రతిజ్ఞ తెలిపారు. అలాగే ఈ కేంద్రం అధ్యాపకులకు విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. అది ఏ విధంగా విద్యార్థులకు ఉపయోగపడుతుందో తెలుసుకున్నారు. గతంలో దక్షిణ ప్రాంగణం విద్యార్థులు ఇద్దరు అక్కడ ఇంటర్న్‌షిప్ చేశారని అన్నారు. జియో ఇన్ఫర్మాటిక్స్ విద్యార్థులకు చివరి సెమిస్టర్ ఇంటర్న్‌షిప్ ఉంటుందని అందుకు ఈ శిక్షణా కేంద్రం తోడ్పాటునందించేలా చర్చలు చేసినట్లు తెలిపారు. ఆ కేంద్రానికి కావాల్సిన సమాచార సహాయాన్ని అందించడానికి యూనివర్సిటీ ఏ విధంగా తోడ్పడుతోందో అనే కొన్ని ముఖ్య విషయాలు చర్చించారు.ఈ సందర్శనలో భాగంగా డా.మహేందర్,డా.ఫ్రాన్సిస్ కలిసి పని చేస్తున్న ప్రతీ ల్యాబ్ ను సందర్శించి, ల్యాబ్ వివరాలు కనుక్కొని వివరాలు సేకరించారు.వారు అక్కడి ప్రతీ అంశాన్ని చక్కగా వివరించారు. భవిష్యత్ లో కలిసి పని చేసేలా చర్చలు సాగాయని తెలిపారు.

## ప్రతిఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

– రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఐఈసి విభాగం తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు కళాభారతి ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో అంగడి వాడి వర్కర్ పాత్ర కీలకమని అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ కి హెచ్ఐవి / సిఫిలిస్ పరీక్షలు జరిగేటట్టు చూడాలని ముందు హెచ్ఐవి పరీక్ష చేయడం వలన తల్లి నుండి బిడ్డకు రాకుండా నివారించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీకి చూడాలని అని అన్నారు. అలాగే హెచ్ఐవి/ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ప్రతి ఒక్కరూ దాని భారిన పడకుండా ఉంటారని తెలియజేశారు. అలాగే ఈరోజు కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా, మహిళా సాధారికత, సుఖ వ్యాధులు మరియు చికిత్స, సఖి సేవలు, మహిళల ఆరోగ్యం, డ్రగ్స్ నివారణ మరియు హెచ్ఐవి సోకిన బాధితులకు ప్రభుత్వ సహాయాలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఐ ఈ సి తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్, డిపిఓ పద్మజ, డిపిఎం భారతి సఖి సెంటర్, సుధాకర్, డి డబ్ల్యు ఓ, సుపరిండెంట్ భాస్కర రావు మరియు సిబ్బంది, రాజేంద్ర కుమార్ విక్రమ్, రాణి లింక్ వర్కర్స్ డిఆర్పి సుధాకర్, 300 అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు సిడిపిఓలు పాల్గొనడం జరిగింది.

## రెండవ రోజుకు చేరిన మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి దీక్ష



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేపట్టిన దీక్ష బుధవారం కు రెండవ రోజుకు చేరుకుంది.ఆగస్టు ఒకటవ తారీకు న భారత ఉన్నత న్యాయస్థానం వర్గీకరణ ఇది న్యాయమైనదే అని సుప్రీంకోర్టులో తీర్పు ఇస్తూ భారత దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు. అదే రోజు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందు మన రాష్ట్రంలో అసెంబ్లీలో తీర్మానం చేసి వర్గీకరణను అమలు చేస్తానని మాట ఇచ్చినారనీ, ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా దగా కోరు ముఖ్యమంత్రి మాలలకు తొత్తుగా పనిచేస్తూ గ్రూపు 1, గ్రూపు 2, గ్రూపు 3 నిమకాలకు ఆదేశాలిస్తూ వర్గీకరణను అన్నివేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని వర్గీకరణ చేసిన తర్వాతనే గ్రూప్ వన్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మీ యొక్క మంత్రివర్గంలో మాదిగలకు ఇద్దరికీ మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కొత్తల్ల యాదగిరి, కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు, కామారెడ్డి జిల్లా వికలాంగుల అధ్యక్షులు కోల బాలరాజ్ గౌడ్, రాష్ట్ర వికలాంగుల ఉపాధ్యక్షురాలు నల్లబల్ల సుజాత, కామారెడ్డి జిల్లా నాయకులు నయీముద్దీన్, జమాల్ భాయ్, సదాశివ నగర్, మండల్ వికలాంగుల అధ్యక్షులు నా రెడ్డి, నల్లబల్ల నాగరాజు, నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు. కన్నాపూర్ ఎమ్మార్పీ స్ గ్రామ కమిటీ అధ్యక్షులు కర్రోళ్ల రాజలింగం ( మాదిగ ) రామారెడ్డి మండలం ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి ఫుట్బాల్

## పోటీలకు టెక్నికల్ అఫీషియల్

– ఫిజికల్ టీచర్ చంద్రయ్య



**రామారెడ్డి మార్చి 12 (ప్రజా జ్యోతి)** 68 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు అన్నారం ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కే చంద్రయ్య టెక్నికల్ అఫీషియల్ గా ఎంపిక అయ్యారు. ఎంపిక కావడం పట్ల అన్నారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది. క్రీడాకార తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు

## అన్నారం విద్యార్థులు ఎంపిక

– ఫిజికల్ డైరెక్టర్ చంద్రయ్య



**రామారెడ్డి మార్చి 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న క్రీడాకారులు రాష్ట్రస్థాయి లో ఉన్నత ప్రతిభను చాటడానికి ఎంపికయ్యారు. ఈ విషయంపై పాఠశాల ఉపాధ్యాయుడు డి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ చంద్రయ్య, తెలిపారు. ఇటీవల రామారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 బి, జి, విభాగంలో పాఠశాల చెందిన సిహెచ్ సౌజన్య, ఎం అక్షర, జి రణధీర్, తదితరులు ఎంపికయ్యారు. అయితే ఈనెల 14, 15 ,16, తేదీలలో వనపర్తి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రయ్య, పాఠశాల సిబ్బంది తెలిపారు.

## అనారోగ్యంతో డిసిసిబి చైర్మన్ తండ్రి మృతి

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :
ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తండ్రి చిట్టి రాం రెడ్డి



అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో వారం రోజుల నుండి వైద్యం అందించినా ఆరోగ్యం సహకరించకపోవడంతో నేడు తుది శ్వాస విడిచారని బంధువులు తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామంలోని ఆయన స్వగృహంలో చిట్టి రాం రెడ్డి పార్థివ దేహానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, పలు జిల్లాల డిసిసిబి చైర్మన్ లు పలువురు రాజకీయ నాయకులు నివాళు లర్పించి వారి కుటుంబానికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల నాయకులు.

రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించే%శీ%తవరకు గ్రూపు 1,గ్రూపు 2,గ్రూపు 3 హాస్టల్ వెల్ఫేర్ అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా




అధ్యక్షులు పేర్క పరశురాములు ఆధ్వర్యంలో సిద్దిపేటలోని దుద్దెడ కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన నిరవధిక సమ్మెలో రాయపోలు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, తాజా మాజీ సర్పంచ్ రమొల్ల స్వామి, జర్నలిస్ట్ శ్రీనివాస్ లు బుధవారం నిరవధిక దీక్షలో పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో ఎంఈఓ యెలగందుల కృష్ణ దంపతులు

**గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు**

**కల్యాణ రామునిగోటి తలంబ్రాలు మహాభాగ్యం**

రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి
భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో బుధవారం గజ్వేల్



ఎంఈఓ యెలగందుల కృష్ణ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం ఎంఈఓ యెలగందుల కృష్ణ మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ఈ సందర్బంగా కృష్ణ దంపతులను సన్మానించిన సీతారాముల జ్ఞాపికను అందజేశారు రామకోటి రామరాజు.

## సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

–సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి..

తోగుట మార్చ్ 12 (ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని విక్రయించి,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల 7280/- పొందాలన్నారు.రైతుల సంక్షేమానికి సొసైటీ అనేక రకాలుగా కృషి చేస్తుందని అన్నారు.కొనుగోలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులందరూ ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి, అధికారులకు సహకరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తిన పరిష్కరించడానికి తనవంతుగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.ప్రైవేటు వ్యాపారులను నమ్మి రైతులు ఎవరు మోసపోవద్దన్నారు.తొగుట మండలం తో పాటు మిరుదొడ్డి, అక్బర్పేట్ భూంపల్లి,రాయపోల్, దౌల్తాబాద్ మండలాల నుండి రైతులు ధాన్యాన్ని తీసుకురావడం జరుగుతుందన్నారు.మంగళవారం రోజున ఒక లారీ ధాన్యాన్ని విక్రయించి మిల్లుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, సీఈఓ గంగారెడ్డి, రైతులు బాలేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలి

– డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్.

సిద్దిపేట ప్రజాజ్యోతి :
రాష్ట్ర బడ్జెట్లో విద్యకు15 శాతం నిధులు కేటాయించాల ని డిమాండ్ చేస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో బుధవారం పట్టణంలో ని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరెట్ ఎఓ అబ్దుల్ రెహామాన్ కు వినతిపత్రం సమర్పించారు.పాదయాత్రను డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 6.3 శాతం నిధులు కేటాయించి హామీని తుంగలో తొక్కిందన్నారు ప్రారంభ మైన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు




సాగిస్తున్నారని చెప్పారు .అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు.ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన, సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు. పొన్నాల చౌరస్తకు చేరుకున్న పాదయాత్రకు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎగొండ, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, పోతరాజు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, బెజ్జెంకి తిరుపతి, దశరథం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ శ్రీనివాస్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

రాయపోల్హామార్చి 12 ప్రజా జ్యోతి
రాయపోల్ మండలానికి నూతన తహసీల్దారుగా శ్రీనివాస్



బుధవారం బాధితులు చేపట్టగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తహసీల్దారుగా పనిచేసిన దివ్య కొమురవెల్లి మండలం బదిలీపై వెళ్లారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో పనిచేసిన శ్రీనివాస్ రాయపోల్ నూతన తహసీల్దారుగా బదిలీపై వచ్చారని ఆయనను రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. మండలంలోని రైతులు విద్యార్థులు సమస్యలను సత్కరమే పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ మండల ప్రజలకు అధికారులు ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులు రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శేషికాంత్, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, గొల్లపల్లి మహేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, పాపని నరేష్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, కార్యకర్తలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వీర రెడ్డి పల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి
రాయపోల్ మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోధన లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల







అందజేశారు అలాగే పాఠశాల లో ఇంతకుముందు పనిచేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఇంతకుముందు పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థులకు స్టూల్ బాటిల్స్ ని అంద చేశారు గడియారంను పాఠశాలకి జ్ఞాపకంగాఅందించారు ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నడవడిక నేర్చుకున్నట్లయితే భవిష్యత్ తరంలో అందరికీ ఆదర్శంగా ఉండడానికి అవకాశం ఉంటుంది విద్యార్థులందరూ చదువులో మంచి నైపుణ్యాన్ని కనబరిచి స్థానించినట్లయితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ ఇంతకుముందు పనిచేసిన ఉపాధ్యాయులను గౌరవిస్తూ మీకు తప్పకుండా మంచి పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేస్తారని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రవీణ్ అంగన్వాడి టీచర్ గాయత్రి సిఆర్పి యాదగిరి పంచాయతీ సెక్రెటరీ విద్యార్థుల తల్లిదండ్రులు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల రోడ్లకు మహర్దశ

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి.

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 12:
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,తదితరులు హాజరై సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హయాంలో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ వచ్చింది అన్నారు,తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని,ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ విధంగా అన్ని గ్రామాలను సముచితంగా అభివృద్ధి పరుస్తామని ఆవుల రాజిరెడ్డి అన్నారు.ప్రతినిత్యం ప్రజలో ఉంటూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు కోసం అధికారులు ఆదేశించడం జరుగుతుందని ఆవుల రాజిరెడ్డి అన్నారు.రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతులు ఆధైర్యపడవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి,నరసింహారెడ్డి,మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,సుధీర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్,సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి,యువజన



కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్బర్,వారాల గణేష్ లచ్చిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,దుష్యంత్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,హనుమంత్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,మాణిక్ రెడ్డి,వజ్జా శీను,బాసంపల్లి ప్రభులింగం గౌడ్, కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్,అరుణ్,సోను,హరికృష్ణ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ మార్చ్ 12
ఉమ్మడి మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా అఖండ విజయం సాదించిన సందర్భంగా అంజిరెడ్డి గారిని తన



స్వగృహంలో కలిసిన బిజెపి నాయకులు. అంజిరెడ్డి గారు మాట్లాడుతూ తన గెలుపు కోసం పనిచేసిన జిల్లా నాయకులకు మండల నాయకులకు పచ్చీస్ ప్రబారీల ఇన్చార్జీలకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సింహారెడ్డి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి పుల్కల్ మండల ఉపాధ్యక్షులు నవీన్ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ నర్సింలుతదితరులు పాల్గొన్నారు

# ప్రజా జ్యోతి విలేఖరి పై బెదిరింపులు..

- కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్.. కాంట్రాక్టర్ రాజు పై చర్యలు తీసుకోవాలి
- బుధవారం ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన నత్తనడకన నూతన సబ్ స్టేషన్ పనులను కథనం
- కొండాపూర్ పారిశ్రామికవాడలో నువ్వు ఎలా వార్తలు రాస్తావు రాయ్ అంటూ ప్రజా జ్యోతి విలేఖరి పై బెదిరింపులకు దిగిన టి జి ఐ సి కాంట్రాక్టర్ రాజు
- టెండర్లు పలికిన టి జి ఐ సి వారికి సంబంధం లేదంటున్న కమిషనర్
- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదు అంటున్న జర్నలిస్టు సంఘాలు

మనోహరాబాద్, మార్చ్ 12 ( ప్రజా జ్యోతి )
మెదక్ జిల్లా మనోహర మండల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ప్రజా




జ్యోతి విలేకరైన రమేష్ ను కొండాపూర్ పారిశ్రామిక వాడలో నూతన సబ్ స్టేషన్ పనులు నిర్మాణం చేస్తున్న రాజు అనే కాంట్రాక్టర్ మనోహరాబాద్ ప్రజా జ్యోతి విలేఖరి పై ఫోన్లో బెదిరింపులకు దిగాడు. బుధవారం, పారిశ్రామిక వాడలో నత్త నడకన నూతన సబ్ స్టేషన్ పనులనే ప్రచురితం కావడంతో జీర్ణించుకోలేని కాంట్రాక్టర్ కమిషన్లు ఎక్కడ మిగలవు అనే విధంగా విలేఖరి పై బెదిరింపులకు దిగాడు. ఇదిలా ఉండగా కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో మరొక్క బ్రోకర్ తో పనులు చేయించుకుంటున్న టి జి ఐ ఐ సి ప్రభుత్వం వారు. ఇక్కడ తొంగి చూడకపోవడం మరొక విశేషం. సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే జర్నలిస్టు సంఘాలు నిరసనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 19 ప్రకారం డెమోక్రసీ ఫోర్త్ పిల్లర్ అయిన జర్నలిస్టులపై బెదిరింపులో జరగడమైందని పలు పార్టీలు ప్రశ్నిస్తున్నాయి.

**టి జి ఐ ఐ సి వివరణ :**


కొండాపూర్ టి జి ఐ ఐ సి కమిషనర్ వీరస్వామిని వివరణ తెలుపమని అడగగా ఒక ప్రధానమైన ఉన్నత హోదాలో ఉండి నేనేం చేయాలి చెప్పు అంటూ ఆ కాంట్రాక్టర్ టెండర్ ద్వారా పై హెడ్ ఆఫీస్ కి సంబంధం మాకు ఎలాంటి సంబంధం లేదంటూ వివరణ ఇచ్చారు. ఒక కాంట్రాక్టర్కు టి జి ఐ ఐ సి కమిషనర్ గా ఉండి వీరాస్వామి అనే వ్యక్తి పై అధికారైన ఎండికి ఫిర్యాదు చేయమని సదరు కాంట్రాక్టర్కు



వత్తాసు పలుకుతున్నాడు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే జర్నలిస్టు సంఘాలు మాత్రం నిరసనలు వెలువెత్తుతాయని చెప్పినప్పటికీ నాకేం తెలియదు అంటూ ప్రజా జ్యోతి తో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.

## వాసర్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో నాగారం శ్రీనివాస్

సిర్గాపూర్ మార్చి 12(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి సిర్గాపూర్ మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ బుధవారం వాసర్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీఎస్ తుకారాం తాండా, సర్థ్య తాండా, బిబ్యా తాండా, మూన తాండా పాఠశాలలను సందర్శించారు. ఎంఈవో మాట్లాడుతూ...ప్రతి పాఠశాల లోన్రోల్ మెంట్ ఆశించిన మేరకు లేకున్న హాజరు ఉపస్థితి మాత్రం నూటికి నూరు శాతం ఉందన్నారు. అందుకు అందరూ ఉపాధ్యాయులను అభినందనలు తెలిపారు. విధ్యాప్రగతి కూడా చాలచక్కగా సాగుతుందని, వర్కబుక్స్ అభ్యాసం చక్కగా జరుగుతుందని, ర్యాండంగా పిల్లలను చెక్ చేసి చూడగా రెస్పాన్స్ బాగుందని, అందరి స్పందన బాగుందన్నారు. ఇందులో ఎండిఎం, పీటీఎం, ఎపీసి, బోధన, పీరియడ్ ప్లాన్ల నిర్వహణ చక్కగా జరుగుతుందన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చేవెళ్ల మున్సిపాలిటీలో అర్హులకు తెల్లరేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే





**చేవెళ్ల మార్చి 12(ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రజా పాలనలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీకి చెందిన 114 మంది లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులు రేషన్ బియ్యం స్థానిక నేతలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేశానన్నారు. రేషన్ కార్డు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని రేషన్ కార్డు రాని వారు తిరిగి అప్లై చేసుకోవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు అందిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎమ్మార్వో కృష్ణయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మార్పల్లీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దావాల్గారి గోపాల్ రెడ్డి, షాబాద్ దర్శన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్న గారి లక్ష్మారెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, పడాల జనార్ధన్, మహేందర్ ముదిరాజ్, పొట్ట దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు తీశారు పూడ్చడం మరిచారు

- తెరుచుకున్న మ్యాన్ హోల్ పట్టించుకోని అధికారులు
- బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్





**శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి):** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మక్త విలేజ్‌లో గత కొన్ని రోజుల క్రితం త్రాగు నీటి పైపులైన్ మరమ్మతుల కోసం రెండు మూడు చోట్ల గుంతలు తీసి మరమ్మతులు చేశారు.మ్యాన్ హోల్ గుంతలో వాహనదారులు పడకుండా ఉండేందుకు దానిపై సెంట్రింగ్ కట్టెలు అడ్డం పెట్టి మ్యాన్ హోల్ మూతను పైన ఏర్పాటు చేశారు.దాన్నే పక్కాగా ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని స్థానికులు అంటున్నారు.పక్కనే పాఠశాల ఉండడంతో స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ బస్సులు తిరుగుతుంటాయి. ఎవరైనా గుంతల్లో పడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. త్రాగు నీటి వృధాను అరికట్టారు. కానీ గుంతలపై మూత ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. గత కొన్నాళ్ళుగా ఈ విషయం అధికారుల దృష్టి కీ తీసుకెళ్లగా మూత తెచ్చి పెట్టారు.కానీ పకడ్బందిగా ఏర్పాటు చేయలేదు.అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం తో పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మ్యాన్ హోల్స్ పై మూతలు ఏర్పాటు చేసి, సమస్య లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.లేదంటే ఉన్నతాధికారుల దృష్టి కీ తీసుకెళ్తామని బిజెపి సీనియర్ నేత గుండె గణేష్ ముదిరాజ్ హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- కంది మండలం చేర్యాల లో ఇందిరమ్మ ఇండ్లకు పురోగతిని పరిశీలించిన కలెక్టర్
- మోడల్ ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డి, మార్చ్ 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కంది మండలం చేర్యాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కంది మండలం లో పైలెట్ ప్రాజెక్టుగా చేర్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో జిల్లా స్థాయి అధికారుల నిఘా ఉంచి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 65 ఇళ్ళు మంజూరు చేయగా 12 ఇళ్ళు బెస్మిట్స్ స్థాయిలో ఉన్నట్లు ప్రస్తుతం మూడు ఇండ్లు నిర్మాణ స్థాయిలో ఉన్నట్లు అధికారుల బృందం వీటిని పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ తనిఖీ చేసి పనుల నాణ్యత, నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఇల్లు పూర్తిగా లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇండ్లను 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మోడల్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు. కంది మండలం కేంద్రం లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌజ్ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం పరిశీలించారు. మోడల్ హౌస్ నిర్మాణం పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. మిగతా ఇండ్ల నిర్మాణం పనులు కూడా వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తిగా ఇండ్లు నిర్మించి ఇస్తుండడంతో పతకం అమలు మరింత వేగంతో అవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలు ఇది నిదర్శనం అన్నారు. లబ్ధిదారులు వీటి ప్రయోజనాలను సమర్థవంతంగావినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్టులో నీటిపారుదల వసతి మౌలిక వసతులు కల్పనతో పాటు ఇంటి పరిసరాలు మంచినీటి సరఫరా మురుగునీటి పాడుదల వ్యవస్థ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇండ్ల పథకంపై అవగాహన కల్పించి వారి ఇండ్ల నిర్మాణం మెరుగుపరిచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారులు ఇండ్ల నిర్మాణం నాణ్యత పై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ చలపతిరావు, ఏఈ మాధవరెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# జాబ్ మేళాకు మంచి స్పందన

- అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసిన పలు కంపెనీలు
- నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం అండగా ఉంటాం
- గ్లోబల్ యువతరం ఫౌండేషన్, • పీపుల్స్ డిగ్రీ కళాశాల ప్రతినిధుల వెల్లడి





**తాండూర్ మార్చి 12 ప్రజాజ్యోతి :** నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకుగాను నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చిందని గ్లోబల్ యువతరం ఫౌండేషన్, పీపుల్స్ డిగ్రీ కళాశాల ప్రతినిధుల బృందం ప్రతినిధులు వెల్లడించారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వివిధ అర్హతలు కలిగిన సుమారు 500 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారని చెప్పారు. అందులో భాగంగా రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థుల జాబితా నుండి 160మందిని ఎంపిక చేసి 47 మందికి అపాయింట్మెంట్ లెటర్స్ కూడ అందించమని చెప్పారు. 15 మల్టీ నేషనల్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ మంబాపురం విజయేందర్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఉత్తం చంద్,బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, లైన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ అధ్యక్షుడు రొంపల్లి సంతోష్ కుమార్ గుప్తా, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్ ,గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అరుణ్ రాజ్ భాష్యం కళాశాల కరస్పాండెంట్ పర్యాద రామకృష్ణ, యాలాల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల శివకుమార్, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ వై రవీందర్ రెడ్డి, జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ కచ్చి ఓవైస్, సోషల్ వర్కర్ యాసర్, రిక్రూట్మెంట్ ఆఫీసర్ రమేష్, నరేష్, తిరుపతి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలో మౌలిక సౌకర్యాల కల్పనకు కెరియర్ టెక్నాలజీ సంస్థ కృషి హర్షనీయం

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ వారియర్స్ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన



**సంగారెడ్డి, మార్చి 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు ప్రైవేటు సంస్థలు భాగస్వాములు కావడం ఆశించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ సంస్థ సిబ్బంది పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలలు వివిధ మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాసంస్థల రూపురేఖలు మారుతాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రైవేట్ సంస్థల యాజమాన్యం సిబ్బంది కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రైవేట్ సంస్థల తోడ్పాటు అందించడం వల్ల నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. పాఠశాలలో నూతనంగా ఎర్పించిన టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ట్యాంకును తాగునీటి కుళాయిలను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రూ 50 లక్షల తో క్లాస్ రూమ్స్ రెనోవేషన్ స్పోర్ట్స్ ఐటమ్స్, సైన్స్ మెటీరియల్స్, మౌలిక సదుపాయాల ను కెరియర్ వారియర్ సభ్యులు చేపట్టినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు సంస్థ యజమాన్యం సిబ్బంది చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కెరియర్ టెక్నాలజీ సంస్థ నిర్మాణ అధినేత నందా లక్కిరాజు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు చేయాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ




**తాండూర్ మార్చి 12ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి పూర్తిస్థాయిలో అమలు జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున మాదిగ,ఎంఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు పి.నర్సింలు మాదిగ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూర్ పట్టణంలోని బస్ స్టేషన్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతకల్పించి గ్రూప్ 1,2,3, ఇతర ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని కోరారు. ప్రస్తుత అసెంబ్లీసమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. గత 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితాన్ని అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, తాండూర్ మండల ఉపాధ్యక్షుడు పరుశురాం మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు నవీన్ మాదిగ, శివ కుమార్ మాదిగ, బస్వరాజు మాదిగ, సిద్దు మాదిగ, రాము మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఛాయా చిత్రం ఓ కళా రూపం

గీతంలో ఫోటోగ్రఫీపై ఆతిథ్య ఉపన్యాసం చేసిన ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ జాన్





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(మార్చ్ 12) :** 'ఒక చిత్రం వెయ్యి పదాలకు సమానం' అనేది నానుడి. దానిని మరింత విస్తృతపరుస్తూ, ఛాయాచిత్రకళలో 'నిజాన్ని వెతుక్కుంటూ..' అనే శీర్షికన, ఐఐటీ హైదరాబాదుకు చెందిన డాక్టర్ దీపక్ జాన్ మాథ్యూ బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఛాయాచిత్రకళపై లోతైన అవగాహనను ఏర్పరచేలా సాగిన ఈ కార్యక్రమంలో, ఫోటోగ్రఫీలో వాస్తవికత యొక్క అర్థం, దాని చారిత్రక పరిణామం, ప్రామాణికత, ఫోటోగ్రఫీ, పెయింటింగ్ మధ్య దీర్ఘకాలిక పరస్పర చర్యను ఆయన వివరించారు. శతాబ్దాలుగా ఫోటోగ్రఫీ ఎలా మారిపోయిందో డాక్టర్ మాథ్యూ అన్వేషించారు. వాస్తవికత యొక్క అవగాహనలను రూపొందించి, దాని ఆవశ్యకతను తెలుపాలని అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, అసోసియేషన్ ఆఫ్ డిజైనర్స్ ఇండియా, ఐఐటీ హైదరాబాద్ వారు సహకారం అందజేశారు.

**కుండల తయారీపై అవగాహన :** జీఎస్ హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కుండల తయారీపై అత్యంత ఆకర్షణీయమైన ఒకరోజు కార్యశాలను నిర్వహించింది. ఇందులో పాల్గొన్నవారికి, మట్టితో పనిచేయడం వల్ల కలిగే సృజనాత్మక, చికిత్సా ప్రయోజనాలను తెలియజేసేలా సాగింది. కుండలు మానసిక దృష్టి, ఏకాగ్రతను ఎలా పెంచుతాయో, సృజనాత్మక ప్రక్రియకు మించి రోజువారీ జీవితంలోకి విస్తరించే ప్రశాంతతను, సద్బుద్ధిని ఎలా పెంపొందిస్తాయో ఈ కార్యశాలలో అవగతం చేశారు. చికిత్సా లక్షణాలకు ప్రసిద్ధి చెందిన కుండలు చేతులను బలపరుస్తాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని, మొత్తం మీద స్వాంతనను ఇస్తాయని నిర్వాహకులు వివరించారు. బంకమట్టిని అచ్చువేసే స్పర్శ అనుభవం, ఆందోళన తగ్గించడానికి సహాయపడడమే గాక, కొంత ఉపశమనం ఇవ్వడంతో పాటు మానసిక, శారీరక చురుకుదనాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఆదిశేషయ్య సాదే తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవి పాఠశాలను తనిఖీ చేసిన మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి

- మెను ప్రకారమే భోజనం అందించాలి





**తాండూర్ మార్చి12 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం జిన్గుర్తి గేట్ సమీపంలో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను తాండూరు మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులతో పాటు మెను ప్రకారం రోజు అందించే భోజనంపై ఆరాతీశారు. తరగతి గదులు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేజీబీవీ పాఠశాలను పరిశీలించి మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు సూచనలు చేస్తూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పాఠశాల ప్రత్యేక అధికారి ఆశలతకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు సమకూర్చవలసిన అంశాలతో పాటు వచ్చే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పాఠశాల తనిఖీ అంశంపై నివేదికను జిల్లా కలెక్టర్కు పంపిస్తానని చెప్పారు.

# సంకల్ప పౌండేషన్, జెఎస్డబ్ల్యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో... విద్యార్థులకు స్కూల్ బ్యాగులు డొనేషన్





**పరిగి, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** ప్రాథమికోన్నత పాఠశాల కడ్లాపూర్‌లో సంకల్ప పౌండేషన్ అలాగే జెఎస్డబ్ల్యూ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను డొనేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జెఎస్డబ్ల్యూ ఫౌండేషన్ సభ్యులు సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు తోపాటు విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లల తల్లిదండ్రులు పాఠశాలకు రోజు పంపించడానికి అవకాశం ఉంటుందని హాజరు శాతం పెరుగుదల ఉంటుందని, భవిష్యత్తులో డ్రాప్ హౌస్ లేకుండా అందరికీ నాణ్యమైన విద్య అందించబడి వారి భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంకల్ప్ ఫౌండేషన్ సభ్యులు రాజేశ్వరి, విజయ్, అదేవిధంగా విండ్ పవర్ స్టేషన్ ఇంచార్జ్ అన్బలంగన్, మాజీ ఉపసర్పంచ్ సత్తన్న, అంగన్వాడి టీచర్ సంతోష, సత్యనారాయణ, విజయ శింహ, రాఘవేందర్ పాల్గొన్నారు.

# ఆ విద్యార్థికి పేదరికం అడ్డురాలేదు..!



**పరిగి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** తల్లిదండ్రులు మరణించినా, నిరుపేద కుటుంబం అయినా వెనకడుగు వేయకుండా గ్రూప్-2 పరీక్షలో సత్తా చాటాడు వికారాబాద్ జిల్లా దోమ మండలం బ్రాహ్మణపల్లి తండాకు చెందిన నేనావత్ అనిల్ బుధవారం విడులైన గ్రూప్-2 ఫలితాల్లో స్టేట్ 106 ర్యాంక్, ఎస్టీ లలో 4వ ర్యాంక్ సాధించాడు. అనిల్ ది నిరుపేద కుటుంబమైనా స్టేట్ లెవెల్లో సత్తా చాటడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలుపుతున్నారు.

# నగరంలో ఎంహెచ్ఐ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రారంభం




**ముషీరాబాద్, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** ప్రెసిషన్ ఇంజినీరింగ్ లో అగ్రగామిగా ఉన్న ఆజాద్ ఇంజినీరింగ్ తునికొల్లారంలో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్(ఎంహెచ్ఐ) ప్రత్యేక లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజనీరింగ్ చైర్మన్, సీఈఓ రాకేష్ చోప్దార్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ అత్యాధునిక కేంద్రాన్ని జపాన్ లోని ఎంహెచ్ ఐ ఎనర్జీ సిస్టమ్ జీటీసీసీ బిజినెస్ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మసాహిటో కటావోకా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ లతో కలసి ప్రారంభించినట్లు తెలిపారు.

# వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల

చేసిన చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆలయ ఈవో శశిధర్ గుప్తా



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (మార్చ్12) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరన్నగూడెంలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మార్చి 19 నుండి 27 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శశిధర్ గుప్తా, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం రోజు ఆలయం ప్రాగణంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ధర్మ కర్తలు, ఆలయ అర్చకుల తో కలిసి విడుదల చేశారు. సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు మార్చి 19 నుంచి 29 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల టౌన్, మార్చి12, ప్రజా జ్యోతి

జగిత్యాల జిల్లా స్కౌట్ అండ్ గైడ్ నూతన కార్యవర్గాన్ని జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కమిటీ నుండి






పరిశీలకులుగా వచ్చిన ఏఎస్ఓసి వెంకటేశ్వర్లు జిల్లా విద్యాధికారి రాము ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ ( స్కౌట్స్ ) గా బియ్యాల హరి చరణ్ రావు , జిల్లా కార్యదర్శి గా కొలగని మధు సుధన్ , సంయుక్త కార్యదర్శి గా జమున రాణి , కమీషనర్ ( గైడ్స్) అజితా , కమీషనర్ ( కబ్స్) వినోద్ గౌడ్ , కోశాధికారి నర్సయ్య, ఆర్గనైజింగ్ కమిషనర్ ( స్కౌట్స్ ) వెంకటేశ్వర్లు , ఆర్గనైజింగ్ కమీషనర్ ( గైడ్స్ ) పద్మజ , ట్రైనింగ్ కమిషనర్ ( స్కౌట్స్ ) నాగరాజు , ట్రైనింగ్ కమిషనర్ ( గైడ్స్) సంగీత ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యవర్గ సభ్యులకు జిల్లా విద్యాధికారి రాము మరియు ఏఎస్ఓసి వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఎన్నికైన కార్యవర్గం యొక్క పదవి కాలం 5 సంవత్సరాలు ఉంటుంది అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న కబ్ మాస్టర్స్, స్కౌట్ మాస్టర్స్ మరియు గైడ్ కెప్టెన్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ సిఎంను కలిసి వినతి పత్రం ఇవ్వాలని హైద్రాబాద్ కు వెళ్తున్న సర్పంచులను అడ్డుకోవడం అప్రజాస్వామికం-మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్

జగిత్యాల,మార్చి 12, (ప్రజాజ్యోతి)

అధికారంలోకి వచ్చి 15 నెలలైనా ₹1,50,000 కోట్ల అప్పుచేసి గ్రామ పంచాయతీలకు సర్పంచ్లకు పైసా కూడా ఇవ్వని రేవంత్ రెడ్డి



రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగుతుందని ప్రజాపాలనలో ప్రశ్నిస్తే అరెస్టులు చేయడమే అనే ధోరణి కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోందని అన్నారు. ప్రజాపాలన అంటే ఉరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా? అని చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు. పెద్ద పెద్ద బడా కాంట్రాక్టులకు కమిషన్ ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయి. బిల్లులు చెల్లింపు చేయకుండా సర్పంచ్ లను ప్రభుత్వం వేధిస్తోంది, భయపెడుతోందన్నారు. మాజీ సర్పంచ్ ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి అని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పాత బంగ్లాకు కొత్త నిర్మాణ అనుమతులు

జగిత్యాల, మార్చి 12:

గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని దీనికి ఈ నెల మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారని చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు జిల్లా కలెక్టర్ కు బుధవారం ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు. ధర్మపురి రోడ్డులో 1వార్డులో సర్వే నెం. 62 లో




ఏనుగుల రాజమల్లయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మునిసిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే 10సంవత్సరాల క్రితమే మూడు అంతస్తుల భవనాన్ని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించారని పేర్కొన్నారు. ఆనాటి నుంచి ఈ మూడు అంతస్తులో కుటుంబాలు, దుకాణాలు నడుస్తున్నాయని, ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల మార్చి 1 న నూతన భవన నిర్మాణ అనుమతులను జగిత్యాల మున్సిపల్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి, రోడ్డును ఆక్రమించిన రాజమల్లయ్య పై అవినీతి కి పాల్పడిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి

జమ్మికుంట, మార్చి12, ( ప్రజాజ్యోతి ):

వరల్డ్ యాంటీ స్మోకింగ్ డే సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి మీడియాతో మాట్లాడుతూ యువత సిగరెట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్నేహితులతో సరదాగా ప్రారంభమై వ్యసనంగా మారి జీవితాలను నాశనం అయ్యే స్థితికి మత్తు పదార్థాలు చేరుస్తాయని కాబట్టి వాటికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన పట్ల దృష్టి పెట్టాలని అన్నారు. మత్తు పదార్థాలు ఎవరు వినియోగించినా, సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.



## గ్రామీణ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి.

### గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్

జగిత్యాల, మార్చి 12, ప్రజాజ్యోతి

గ్రామీణ మహిళలు అందరూ అన్ని రంగాలలో ముందుకు వెళ్లి విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, లోను భీమా,పలు ఎంటర్ పెన్యూర్ యూనిట్లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులుగా, ఏకరూప దుస్తుల తయారీ,కొనుగోలు కేంద్రాలు, వడ్డీ లేని రుణాలు ఇంకా పలు పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి నిలుస్తున్నారని అన్నారు., అంతకు ముందు రూరల్ మరియు అర్బన్ మండలాల అన్నపూర్ణ,అక్షర మండల సమాఖ్యల సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన పాలక వర్గ సభ్యులను గ్రామ సమాఖ్య సభ్యులు ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో డిపియం మానిక్






జగిత్యాల మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మహిళలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని, మహిళ సంఘాల కు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద ఆర్.టి.సి.బస్సులు, చెందేలా చేయడం జరుగుతుందని, ఇటువంటి ప్రోత్సాహకాలు అందుకొని మహిళలు మంచి మంచి విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతు బ్యాంక్ లింకేజీ,స్త్రీనిధి రుణాలతో మహిళ లు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, మంచి మంచి ఆదయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తు ఆదర్శంగా రెడ్డి,మండల ఎపియం వి.గంగాధర్, డియంజి దేవయ్య, సి.సి.లు పి.గంగారాం,రవీందర్ మరియా, విధ్యాసాగర్,రూరల్ అధ్యక్షురాలు మారు. సత్తవ్వ,అర్బన్ అధ్యక్షురాలు దేశవేని.గంగభావని,సభ్యులు,సిబ్బంది పద్మ,రెండు మండలాల్లోని అన్ని గ్రామ ల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు వి ఓ ఏ లు తదితరులు హాజరయ్యారు.

## కలుషిత నీరు.. జనం బేజారు..

### పట్టణాలలో తాగునీటి శుభ్రతపై పర్యవేక్షణ కరువు

### రంగు మారిన మున్సిపల్ నీరు త్రాగునీరు ఇలా వస్తే తాగేది ఎలా..?

జగిత్యాల్ టౌన్,మార్చి 12,(ప్రజాజ్యోతి).

జగిత్యాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు సుతారిపేటలో గత కొన్ని రోజులుగా మునిసిపల్ ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న త్రాగునీరు రంగు మారి సరఫరా కావడంతో ప్రజలు త్రాగడానికి ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో తాగునీరు పరిశు భ్రంగా ఉంచాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ప్రజలు రోగాల బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో తాగునీరు పరిశుభ్రంగా ఉంచాల్సిన



అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ప్రజలు రోగాల బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారు. పట్టణాల స్థాయిలో పలు రకాల పన్నులను ప్రజల నుంచి వసూలు చేస్తున్న యంత్రాంగం అందుకు అనుగుణంగా సదుపాయాలను మాత్రం కల్పించడంలో అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలు క్షేత్ర స్థాయిలో ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కోరుట్ల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో "చావా" చిత్ర ప్రదర్శన

కోరుట్ల మార్చి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి

బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.యాదగిరి బాబు, జిల్లా నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, సుధవేనీ మహేష్ సమక్షంలో కోరుట్ల భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులతో కలసి స్వరాజ్య సంగ్రామ సమర యోధుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు, శంభజి మహారాజ్ వీరగాథ చావా చిత్రాన్ని వీక్షించారు. చావా చిత్రాన్ని అందరితో కలిసి విక్షించేలా అవకాశం కల్పించిన కోరుట్ల పట్టణ అధ్యక్షులు భింగి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్, అక్కెనపల్లి వెంకటరమణ, ఉప్పులుటీ రాఘవులు, ఎన్నారై అయిలపూర్ నివాసి నిమిషకవి నవీన్, గుంటుక మహేష్, మిట్టపెల్లి రవీందర్, రాధరపు సత్యనారాయణలకు ప్రత్యేక ధన్యవదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ



జనతా పార్టీ కోరుట్ల పట్టణ, జిల్లా నాయకులు, కార్యకర్తలు, బజరంగ్ దళ్, ఏబీవీపీ, విహెచ్పి, ఆర్ఎస్ఎస్ నాయకులు, శిశు మందిర్ విద్యార్థులు, హిందూ బంధువులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొని చిత్రాన్ని వీక్షించి మహావీరుడు శ్రీ చత్రపతి శంబాజీ వీరత్వాన్ని కొనియాడారు. అలాగే ప్రతి హిందూ బంధువులు ఈ చిత్రాన్ని చూడాలి, చూపించాలని కోరారు.

## వడ దెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

జమ్మికుంట, మార్చి12( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విలాసాగర్ గ్రామములో వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బ పై హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు... ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.. ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివారణకై అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.



ఉదయం, సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని కూలీలకు సూచించారు. ఎండ వేడిమికి డి హై డ్రె షన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ రత్న కుమారి, ఏఎన్ఎం సౌందర్య, మంజుల ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు..

## అదనపు తరగతి గదిలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పటిష్ట కార్యాచరణ...
- ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....

సుల్తానాబాద్ మార్చి 12 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ పట్టణంలో మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, వీరిని ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.



మార్చి 31 లోపు పూర్తి స్థాయిలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినట్లయితే 25% రిబేట్ లభిస్తుందని అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మండల హెడ్ క్వార్టర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే కరీంనగర్ లేదా పెద్దపల్లి ఆసుపత్రులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పరిశీలించి నిర్వహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు మరియు క్యాంటీన్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్.ఎం.ఓ డాక్టర్ మహేందర్, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడి కుటుంబానికి పి ఆర్ టి యు టీ ఎస్ సంఘం చేయూత

జగిత్యాల, మార్చి 12, ప్రజా జ్యోతి

జగిత్యాల జిల్లా పి ఆర్ టి యూ టి యూనియన్ వార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ క్రియాశీల సభ్యులు అబ్దుల్ ముజీబ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)కోరుట్ల



(స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం) గత నెలలో 26/02/2025 అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ బాధ్యతగా వారి కుటుంబానికి బుధవారం రోజున ఒక లక్ష రూపాయలు (₹1,00,000) చెక్కును అందచేసిన పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్ జక్కుల నవీన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధీర్ మహేష్ అడ్లగట్ట శ్రీనివాస్ ధరందీప్ సైఫుద్దీన్ , యూసుఫ్ అలీ ఆంజనేయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ సంస్థకి ఎంపికైన అక్షయ డిగ్రీ కళాశాల విద్యార్థిని

కరీంనగర్ బ్యూరో,మార్చి 12,(ప్రజాజ్యోతి):

ఈ నెల 03న టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్ఫోసిస్ కంపెనీ జాతీయస్థాయిలో నిర్వహించిన "నేషనల్ ఎలిజిబిలిటీ ఫర్ గ్రాడ్యుయేట్స్ 2025" పరీక్షలో గ్రాడ్యుయేట్స్ కొరకు నిర్వహించిన "సిస్టమ్ అసోసియేట్" ఉద్యోగానికి అక్షయ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన సంగ సుజాత(బియ్యాస్సి కంప్యూటర్స్), తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ వి.రవీందర్రెడ్డి తెలిపారు. ఈ




సందర్భంగా వి.రవీందర్రెడ్డి మాట్లాడుతూ టాస్క్ నిర్వహిస్తున్నా శిక్షణ, కళాశాలలో ప్రథమ సంవత్సరం నుండే నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తూ వివిధ దేశీయ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల




ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్స్, టి.పి.ఓ., టాస్క్ జిల్లా సమన్వయకర్త ఎ.గంగాప్రసాద్, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలి

### యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్

సుల్తానాబాద్ మార్చి 12 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం (గర్రెపల్లి). భూపతిపూర్ గ్రామంలో గల. కేజీబీవీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు (సుగ్లాంపల్లి) దుగ్యాల సంతోష్ రావు ప్రోత్సాహంతో తుమ్మ రాజ్ కుమార్ పంపిణీ చేశారు సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు చదువుకోవాలంటే చాలా ఇబ్బంది పడేదని మహిళలు గృహిణి గానే ఇండ్లలోనే ఉండేవారని ప్రస్తుతం అలా కాకుండా పురుషులు సరి సమానంగా మహిళలు ఎదిగారని అందుకే ప్రభుత్వాలు మహిళలను ప్రోత్సహించడానికి



ఎన్నో పథకాలు తీసుకువచ్చారని రిజర్వేషన్లు కూడా మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మీరు మంచి చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటామన్నారు యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు ప్రస్తుతం ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న చాలామంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని, ప్రభుత్వ పాఠశాలలో చదివే వారిని తక్కువ అంచనా వేయరాదని, వారిలో చాలా నైపుణ్యత దాగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు ఆరేపల్లి సర్వేష్. ఎలగందుల మల్లేశం, ఉపాధ్యాలు లక్ష్మి, కవిత, సునీత మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ప్రకటనపై హర్షం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటమల్ల వరప్రసాద్

చర్ల, మార్చి, 12, ప్రజా జ్యోతి

జాతీయ మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు డా. అద్దంకి దయాకర్ ను ఎమ్మెల్సీ గా పేరు ప్రకటించడంపై చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటమల్ల వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, జాతీయ మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక ఉద్యమనేత, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించి, పార్టీ గెలుపు కోసం తన తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ సీట్ ను కూడా త్యాగం చేసిన, డాక్టర్ అద్దంకి దయాకర్ పేరును కాంగ్రెస్ పార్టీ అదీష్టానం ఎమ్మెల్సీ గా పేరు ఖరారు చేయడం పట్ల చర్ల మండల కాంగ్రెస్ నాయకులు తోటమల్ల వరప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాటానికి నిరంతరం వివిధ రకాల వేదికలమీద తనదైన శైలిలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేలా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో గెలుపుకోసం నిరంతరం కృషి చేసిన అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వటం అనేది హర్షణీయమని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి శ్రీ అక్కమ్మ, రామలింగయ్య స్వామి వారిని తిరునాళ్ళ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ఎడ్ల పందాల పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు.. మొదట స్వామి వారిని



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్ల పందాల పోటీదారులు తగు జాగ్రత్తలు వహిస్తూ పోటీల్లో పాల్గొని విజేతలుగా గెలవాలని ఆకాంక్షించారు.. ప్రతి సంవత్సరం ఎద్దుల పోటీలను గ్రామంలో ఏర్పాటు చెయ్యడం అభినందనీయం అన్నారు..పల్లె వాతావరణం లో పోటీలు నిర్వహించడం వల్ల ఐక్యత పెరుగుతుందని వారు తెలిపారు..ఎడ్ల పందాల పోటిలో పాల్గోన్న రైతు బల్లేపల్లి కోటేశ్వరరావు సన్మానించి,మెమోటం అందజేశారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ యంపిటిసి చిమ్మసర్తి ఎల్లయ్య మాతృమూర్తి చిమ్మసర్తి బజారమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి



అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మాడుపల్లి భాస్కర్, పుల్లారెడ్డి,బందెల నాగార్జున,వట్టికూటి ఉపేందర్,రాఘవ,భాస్కర్,గూడ్ సాహబ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,మెటీరియల్స్ అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 21 వ తేదీ నుండి జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, మెటీరియల్స్ ను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరుతో పాటు, ఎదులాపురం పాఠశాలకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి లో మంచి గుర్తింపు తేవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ కుమారి,ఉపాధ్యాయులు జలంధర్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శేష్ రెడ్డి,నవీన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బండ బాదుడు..!

- –గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది చేతివాటం
- – రూ. 158 అదనంగా వసూలు చేస్తున్న వైనం
- – రూ. 842 సిలిండర్ కు రూ. 950 అంటున్న సిబ్బంది
- – రూ. 1000 తీసుకొని మిగిలిన డబ్బులు ఇవ్వని సిబ్బంది
- – సిలిండర్ ధరపై రూ. 108 అదనపు బాదుడు
- – చిల్లర లేదనే సాకుతో రూ. 50 స్వాహా చేస్తున్న వైనం
- – నష్టపోతున్న వినియోగదారులు
- – శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకం?
- – టేకులపల్లిలోనూ రూ. 930 వసూలు!
- – అధికారులు స్పందించాలని ప్రజల వేడుకోలు



ఇల్లందు, మార్చి 12, ప్రజాజ్యోతి :

పేద ప్రజలకు సబ్సిడీపై అందిస్తున్న గ్యాస్ ను గ్యాస్ ఏజెన్సీలు మాత్రం డెలివరీ బాయ్స్ తో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో సైతం గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేసే శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ సిలిండర్ పై అదనంగా భాదుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం చదువుకున్నవారు ఉండడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు నిరక్షరాస్యులు కావడం వల్లనే గ్యాస్ సిలిండర్లపై అధికంగా తీసుకుంటూ మోసం చేస్తున్నారా అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. సిలిండర్ పై అధికంగా తీసుకుంటున్నారు.

### టేకులపల్లిలో సిలిండర్ రూ. 930

టేకులపల్లి మండల కేంద్రంలో సైతం ఒక్కో సిలిండర్ పై రూ. 930 వసూలు చేస్తున్నట్లు పక్కా సమాచారం. ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్న అధికంగా డెలివరీ బాయ్స్ వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. గ్యాస్ సిలిండర్ పై అధికంగా డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారని వినియోగదారులు అడిగినప్పటికీ సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారని తెలుస్తుంది.

### సిలిండర్ కు రూ. 1000 తీసుకున్నాడు: కల్తీ కోటమ్మ

మాది శ్రీ లక్ష్మి గ్యాస్ ఏజెన్సీ. సిలిండర్ కు రూ. 1000 తీసుకుంటున్నారు. అసలు సిలిండర్ ధర రూ. 950 అని చెబుతూ రూ. 1000 తీసుకోని, కొన్ని సందర్భాల్లో రూ. 50 తిరిగి ఇస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో రూ. 50 అసలు ఇవ్వడం లేదు. గ్యాస్ వాహనం వెళ్తుంటే పిలిచినా కానీ వినకుండా వేగంగా వెళ్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సబ్సిడీ సిలిండర్ల పై గ్యాస్ ఏజెన్సీ గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి రూ. 150 దోచుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రూ.842 కు అందిస్తుండగా గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి ఆధారంగా రూ.108 వసూలు చేస్తూనే చిల్లర లేదని సాకుతో మరో రూ. 50 ను అదనంగా తీసుకుంటున్నారు. అమాయక గ్రామీణ ప్రజల నుంచి అదనంగా డబ్బులు దండుకుంటున్న గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ వైఖరి పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ పై అదనంగా డబ్బులు తీసుకుంటున్న విషయంపై పలుమార్లు ప్రశ్నించిన అప్పుడు మేము రాలేదని దాటు వేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రతిసారి గ్యాస్ తీసుకున్నప్పుడల్లా అదనంగా రూ. 150 పైగా వసూలు చేస్తున్నారని దీనిపై గట్టిగా అడిగితే గ్యాస్ ధర పెరుగుతుందని అందుకే తీసుకుంటున్నట్లు తెలుపుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు.**

### సిలిండర్ పై అదనంగా తీసుకున్నాడు: కల్తీ విజయకుమారి, అంగన్వాడి టీచర్

గ్యాస్ బండ నింపిస్తే రు.158 ఎక్కువ తీసుకున్నారు.





రూ. 950 సిలిండర్ ధర అని అంటున్నారు. చిల్లర లేదని రూ. 1000 ఇచ్చాను. మిగిలిన రూ. 50 ఇవ్వలేదు. అసలు సిలిండర్ ధర రూ. 842 అయినా కానీ తమ వద్ద రూ. 950 అని చెబుతూ, రూ. 1000 తీసుకుంటున్నారు. మాది శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ అని, గ్రామీణ ప్రజలను దోచుకోవడం జరుగుతుంది.



అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ సిలిండర్ నింపి ఇవ్వాలని ఆయా కు రూ. 1000 ఇచ్చాను. రూ. 950 సిలిండర్ అని మరో రూ. 50 అదనంగా తీసుకున్నారు. ఈ దోపిడి ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతూనే ఉంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రజల నుంచి అదనంగా తీసుకుంటున్న డబ్బులపై చర్యలు తీసుకొని మరో మారు ఇలా జరగకుండా చూడాలని కోరుతున్నాను.

### అదనంగా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు ఇల్లందు పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ యాకుబ్ పాషా

గ్యాస్ సిలిండర్ పై ఆధారంగా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నిర్దేశించిన ధరనే గ్యాస్ ఏజెన్సీలు తీసుకోవాలి. ఒక్క పైసా అదనంగా తీసుకున్నట్లు తెలిస్తే విచారణ చేపట్టి ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటాం.

## ఇల్లందు ఏరియా కనుమరుగు కానివ్వం

### ఇల్లందు ఏరియా మనుగడ ఐక్య పోరాటాలతోనే సాధ్యం

ఇల్లందు, మార్చి 12, ప్రజాజ్యోతి :

ఇల్లందు ఏరియా కనుమరుగు కానివ్వమని, ఇల్లందు ఏరియా మనుగడ ఐక్య పోరాటాలతోనే సాధ్యమవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



తెలిపారు. బుధవారం జెకె5 ఓసిలో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెకె విస్తరణ ఓసి ప్రారంభమయ్యే వరకు ప్రస్తుత ఓసి నడిచేలా కృషి చేయాలని కోరారు.

ఈనె ల 7,8 తేదీలలో సి అండ్ ఎండి స్థాయిలో జరిగిన మీటింగ్ లో ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని ఋణం, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు, ప్లే డే లలో ఎన్-1 ఎత్తి వేయాలని, ప్రస్తుతం ఉన్న జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ హోదా పేర్లను మర్చి జనరల్ అసిస్టెంట్ గా చేయాలని, ఇన్ కమ్ టాక్స్, సొంత ఇంటి పథకం తదితర అంశాలపై యాజమాన్యంతో పూర్తి స్థాయిలో మాట్లాడడం జరిగిందని తెలిపారు.

కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దని వారికి అండగా ఏఐటియుసి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం జెకె 5 ఓసి క్వారిని పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఏరియా ఉపాధ్యక్షులు రాజారామ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, పిట్ సెక్రటరీలు బొల్లెద్దుల శ్రీనివాస్, జయరాజ్, తిరుమల రావు, కిషోర్, రమేష్, శ్రీనివాస్, ఎస్. రవి, హుసేన్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, రమేష్ కుమార్, వివేక్ కుమార్, ఎన్ ప్రతాప్ కుమార్, జక్కుల శ్రీనివాస్, అమ్మ ఆంజనేయులు, గోపి సింగ్, ప్రసాదరెడ్డి, బొల్లి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్ కు ఇద్దరు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్కు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ దశలలో నిర్వహించిన అర్హత పరీక్షలలో తమ



కళాశాలకు చెందిన ఆర్. నితిన్, ఆర్. మృధిని అత్యంత ప్రతిభను కనబరచి ఉద్యోగాలను సాధించారని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్ ద్వారా 45 మంది ఎంపిక చేయ్యగా, హెచ్. ఆర్. రౌండ్కు 4 గురు అర్హత సాధించారని, వీరిలో ఇద్దరు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా || జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 4 లక్షల నుండి 6.75 లక్షల పై చిలుకు వార్షిక ఆదాయం పొందుతారని వారు తెలిపారు. 35 కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్ కు తమ కళాశాల విద్యార్థులు జెస్సి ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా || జి. రాజ్ కుమార్ తెలిపారు. సూపర్ సెట్ ద్వారా నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత కఠినమైనదని, కమ్యూనికేషన్స్, ఆప్టిట్యూడ్, కోడింగ్ మరియు హెచ్. ఆర్. వంటి వివిధ దశలలోను కూడా తమ విద్యార్థులు రాణించటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా || ఎ.వి.వి. శివ ప్రసాద్, డా || జె. రవీంద్రబాబు, డా || యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యుత్ శాఖ అధికారిని కలసిన గ్రానైట్ పరిశ్రమల ప్రతినిధులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షులు పాటిబండ్ల యుగంధర్ , జనరల్ సెక్రెటరీ కమర్తపు గోపాలరావు , ట్రెజరర్ పరమేశ్వర రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రతినిధులు, సభ్యులు నూతనంగా



జిల్లా విద్యుత్ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఇనుగుర్తి శ్రీనివాసాచారి ని బుధవారం కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రానైట్ పరిశ్రమల కు సంబంధించిన విద్యుత్ సమస్యలపై సమగ్ర చర్చ జరిగింది. పరిశ్రమలకు నిరంతర నాణ్యమైన విద్యుత్తు అందజేయడమే కాక ఎటువంటి సమస్యలకైనా నేరుగా జిల్లా కార్యాలయాన్ని యాన్ని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా శ్రీనివాసాచారి తెలియజేశారు. అధికారులు , క్షేత్రస్థాయి సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతినెల 12వ తారీకున ప్రత్యేకంగా హెచ్ టి వినియోగదారులకు సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈనాటి సమావేశంలో ఖమ్మం రూరల్ డి ఇ నాగేశ్వరావు, డి ఈ టెక్నికల్ బాబురావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ , ఏ డి ఈ కమర్షియల్ నాగమల్లేశ్వరరావు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ

### జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.వి. చంద్ర శేఖర్ రావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు **https://khammam.dcourts.gov.in** వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంగమ్మ తల్లి గుడికి విరాళం ఇచ్చిన గుగులోత్ శీను నాయక్.

కారేపల్లి, మార్చి 12,ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవాలయానికి సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు కమిటీ చైర్మన్ గూగులోత్ శ్రీను నాయక్ పది హేన్ వేల పదహారు రూపాయలు గుడి కమిటీ సభ్యులకు విరాళంగా ఇచ్చినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లి సుబ్బయ్య కుంట చెరువు ఒడ్డున వెలసిన శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి గుడి నిర్మాణానికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందని శ్రీను నాయక్ అన్నారు. ఈ దేవాలయానికి దాతలు అధిక మొత్తంలో విరాళాలు ఇచ్చి దేవాలయ నిర్మాణము జరిగే విధంగా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గుడి నిర్వహణ కమిటీ సభ్యులు ఇమ్మడి తిరుపతిరావు, ఇమ్మడి సీతారాములు, చెవుల లక్ష్మీనారాయణ, తోగర శ్రీను, రాసుమంటి రామకృష్ణ తదతరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి వేడుకలు

సంగారెడ్డి , మార్చ్ 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి: జిల్లావీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ సీతారామ శ్రీ శివ ఆంజనేయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి వేడుకల



బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ రేణుక ఆచార్యుల చిత్రపటానికి వేదమంత్రాలతో పూజలు నిర్వహించి , పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా లింగబలిజ సమాజం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ శివజీవైక్యమును బోధించే విద్యలో రమించేవారు వీరశైవులు అన్నారు. లిప్రవర్త్యామి భవి త్రుంశ్చ శృణు తజ్ఞన వక్రమం శ్రీ మద్రేవణ సిద్ధస్య కొల్లిపాకి పురొత్తమే సోమేశ్వర లింగాజ్జ నన మావాస: కదళిపురే.లి ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో లివీరశైవ ధర్మ గ్రంథం సిద్ధాంత శిఖామణి ఉండాలని అలాగే ప్రతి రోజూ పారాయణం చేయాలని, అలాగే తమ వ్యాపార సముదాయాల్లో వీరశైవ ధర్మ అది గురువు రేణుకా చార్య చిత్ర పటం ఉండాలని అందరినీ సవినయంగా కోరుతున్నాం. అలాగే ప్రతి గ్రామంలో రేణుకా చార్య జయంతి వేడుకలు జరుపుకోవాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర సంఘం ద్వారా కోరుతున్నా%శీ% అన్నారు. ఆది గురువులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని , సనాతన ధర్మాన్ని నిలబెట్టుకోవాలని ఆయన అందరినీ కోరారు. వీరశైవుడంటే వీరత్వానికి ప్రతీక అన్నారు, సమాజంలో వీరశైవ ధర్మానికి ఒక ప్రత్యేకతా ఉందనేనా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా లింగ బలిజ సమాజం గౌరవ అధ్యక్షులు ధనుంజయ, జిల్లా కోశాధికారి గోవు రాజు, నాయకులు రామప్ప , అశోక్ బాబు , సంగం ఉప కోశాధికారి శివకుమార్, ఉపాధ్యక్షులు రాజేశ్వర స్వామి, అశోక్ రాజు, సంగీ శెట్టి , మరియు గౌరవ సలహాదారులు ఎన్ శివకుమార్ , అద్వకేటగారు మల్లేశం, సలహాదారులు చంద్రశేఖర్ శెట్టి మల్లికార్జున్ ప్రభు లింగం కార్యదర్శులు గౌలిశ్వర్ అమర్నాథ్, సదాశివుడు , మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి వినీత, ఉపాధ్యక్షురాలు వీరమణి, శారద మరియు పరమేశ్వరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత,,

### నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 12: ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,అదేవిధంగా వారి సంక్షేమం కోసం వరంగా నిలుస్తుందని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా శివ్వంపేట



మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి భూమయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరడం జరిగింది.ఈ విషయాన్ని నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా కృషిచేసి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింత స్వామి,రిపోర్టర్ ముంద్రాతి బాలేష్,భర్మ స్వామి దేవాలయం చైర్మన్ పిల్లి శివకుమార్,బుర్ర పోచ గౌడ్,బోన్ పుల్లయ్య,జనుముల గణేష్,కుమ్మరి సురేష్,సంద్ర సత్యనారాయణ,చింత శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరుకావాలి

మొదటిపేజీ తరువాయి..

చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు.



సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

## వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్

కల్లూరు మార్చి12(ప్రజా జ్యోతి): పట్టణంలో స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయం నందు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వృద్ధులు,ఒంటరి మహిళలైన 21 కుటుంబాలకు కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అందించటం జరిగింది. ఈ




సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎక్కడో అమెరికా దేశంలో ఉంటున్న ఎన్నారై ద్వారా ఇక్కడ ఎలాంటి పరిచయం లేని వ్యక్తులకు ఇంతటి గొప్ప సహాయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు ద్వారా అందిచటం నిజంగా చాలా గొప్ప విషయమని, ప్రకృతి మనకు ఏమి ఆశించకుండా స్వచ్ఛమైన గాలి,నీరు ఎలా ఇస్తుందో అలాగే మనము కూడా సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలి అది మనిషిగా మన బాధ్యత అని ప్రతిఒక్కరు భావించాలి.ఎలాంటి పరిచయం లేనటువంటి కల్లూరు ప్రాంత పేద విద్యార్థులు మెడిసిన్,బీటెక్, ఫార్మసీ,నర్సింగ్ చదువుకునే వారికి సుమారు 36 లక్షలు ఆర్థిక సహాయం అందించటం చాలా గొప్ప విషయం.అందులో బాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం,దుప్పట్లు పంపిణీ,ఎంపీపీఎస్ స్కూల్ కి సాయంత్రం స్నాక్స్ లాంటి మంచి కార్యక్రమానికి పిలిచినందుకు నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.పేద వారికి నావంతు పనిగా అర్హులుకు పెన్షన్,ఇంకా




ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తెస్తే వెంటనే సమస్యను పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు మాట్లాడుతూ సమస్య అని వచ్చిన విద్యార్థులు అర్జీలు పెట్టిన అందరికి వెంటనే ఆర్థిక సహాయం అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ కి సభాముఖ%శీ%గా కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమాలు జరగటానికి సహకరించిన వాలంటీర్లను,కళాశాలలో వంట చేసిన వారిని ఆర్డీవో సమక్షంలో శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో రిటైర్డ్ జెఎల్ ఉబ్బన నాగరాజు,పసుపులేటి వీర రాఘవయ్య, ఫౌండేషన్ వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కోదాడ పశువుల సంత అభివృద్ధికి పాలకవర్గం కృషి

### ఇక నుండి గురువారం గొర్రెల సంత నిర్వహణ

### సంతకు పూర్వవైభవానికి కృషి

### ఇక ప్రతి గురువారం గొర్రెలు మేకల సంత

### ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా సంతకు వైభవం తెచ్చేందుకు కృషి

### కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్

కోదాడ టౌన్, మార్చి 12 ( ప్రజా జ్యోతి): కోదాడ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ పశువుల సంతకు పూర్వవైభవం తెస్తామని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ



సుదీర్ అన్నారు.బుధవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించి మాట్లాడారు.మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి సూచనతో సంత అభివృద్ధి కోసం మిర్యాలగూడెం,సూర్యాపేట,నేరేడుచర్ల సంతలను పరిశీలించి వచ్చినట్లు పేర్కొన్నారు.అక్కడ సంతలలో జరుగుతున్న తీరును ఇక్కడ అనుసరించాల్సినటువంటి కార్యక్రమాలను గురించి చర్చించారు రైతుల సౌకర్యం కోసం శని,ఆదివారాలతో పాటు ఇక ప్రతి గురువారం గొర్రెల సంత ఉంటుందని రైతులు వ్యాపారస్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు.సంతలో మౌలిక వసతులు తాగునీరు పాటు పలు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా కోదాడ పశువుల సంత మళ్లీ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చైర్ పర్సన్ కోరారు.రైతులు వ్యాపారస్తులు కొనుగోలుదారులు అమ్మకాదారులు సంతలోనే నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ బషీర్,సెక్రటరీ రాహుల్,డైరెక్టర్లు. వీరబాబు,సూర్యం,మల్లువెంకటరెడ్డి, శ్రీను ,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,అమర్సింగ్ ,మణెమ్మ ,అభిరామ్, నర్సిరెడ్డి,సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

మొదటిపేజీ తరువాయి..

రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోనని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం.

ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.




## ఈనెల 16న స్టేషన్ ఘనపూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాక

మొదటిపేజీ తరువాయి..

ఎక్కడ ఏర్పాటు చేయాలి, శంకుస్థాపనలకు సంబంధించిన శిలాఫలకాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి, మహిళా సంఘాలకు అందించనున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉంచాలి, సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీటింగ్ ఏర్పాటు ఎలా చేయాలి, వివిఐపీ, మీడియా గ్యాలరీ ఏర్పాటు, వివిఐపీ పార్కింగ్ ఎక్కడ ఉండాలి, హెలి ప్యాడ్



నుండి సీఎం కాన్వాయి ఏ రూట్ లో రావాలి అనే అంశాలపై అధికారులతో కులాంకుశంగా చర్చించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి వాటిని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం వరకు సభ ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల ఎస్ఈలు, డీఈలు, జిల్లా అధికారులు, ఏసీపీలు, సిఐలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణం

- ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్రమంతా విస్తరణకు కృషి
- ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు నా భాద్యత
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి





స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 12 ( ప్రజాజ్యోతి ) : చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవానికి బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారి కల్యాణ వేడుకను విక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఈవో లక్ష్మి ప్రసన్న, మండల ప్రజా ప్రతినిధులు గడ్డ మీది సురేష్, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మామిడాల లింగా రెడ్డి, నాయకులు, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మండే కాలం

### ఎండల తీవ్రత పెరుగుతోంది వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967